RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 10 ఆగస్ట్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:60






రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో సందడి నెలకొంది. మహిళా మంత్రులు, ఇతర ప్రతినిధులు పెద్దఎత్తున తరలిరావడంతో రాఖీ పండుగ కోలాహళంగా సాగింది. మంత్రులు కొండా సురేఖ , ధనసరి అనసూయ సీతక్క ముఖ్యమంత్రి కి రాఖీ కట్టారు. మాజీ మంత్రి డాక్టర్ గీతా రెడ్డి ముఖ్యమంత్రి కి రాఖీ కట్టి ఆశీర్వదించారు. వీరితో పాటు మరెందరో సోదరీమణులు రాఖీ కట్టారు.
ఈ వేడుకలో పాల్గొన్న బ్రహ్మకుమారీస్ (Brahma Kumaris) సోదరీమణులు ముఖ్యమంత్రి ని కలిసి రాఖీ కట్టారు. మలక్ పేట ప్రభుత్వ అంధ బాలికల పాఠశాల విద్యార్థినులు ముఖ్యమంత్రి ని కలిసి ఆప్యాయంగా రాఖీ కట్టారు.
అలాగే, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద , వైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత , బీసీ కమిషన్, విద్యా కమిషన్, శిశు సంక్షేమాభివృద్ధి కమిషన్, రైతు కమిషన్ కు చెందిన మహిళా ప్రతినిధులు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు,భీమగాని సౌజన్యగౌడ్ తో పాటు మహిళా ప్రతినిధులు రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టారు.



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి
బి ఆర్ ఎస్ అధినేత
కేసీఆర్ కి రాఖీ కడుతున్న
అక్క లక్ష్మీబాయి చిత్రంలో
అక్క జయమ్మ
చెల్లెలు వినోదమ్మ, భార్య శోభమ్మ
తదితరులు ఉన్నారు

## జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై సెక్రెటేరియట్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్

**గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రెటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి..**

**ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి**



సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ాఖఆఅఒ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు.అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు.



గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రెటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నాం అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయి వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసింది ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గం లో ప్రారంభించాం ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, నిజూటఇశ్రీ సీఎండీలు, ఖీఇఆఅూ ఎఅడఓఆ ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు

# తెలంగాణా రాష్ట్రాన్నీ అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా రూపొందిస్తాం

**అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుండి 15 వేల కోట్ల పెట్టుబడులకు ప్రణాళికలు**
**పర్యాటక రంగంలో 3 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టిస్తాం**
**27 ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాల ఏర్పాటు**
**2025-30 పర్యాటక పాలసీ అమలుకు రూట్ మ్యాప్**
**-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**లకిడికాపుల్ లో సదరన్ ట్రావెల్స్ పప్రాంతీయ కార్యాలయం ప్రారంభం**
**పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ లు**



తెలంగాణా రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దెందుకు ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
అందుకనుగుణంగా అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుండి 15000 కోట్లు పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించిందని ఆయన తెలిపారు.
తద్వారా పర్యాటక రంగంలో 3 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన వెల్లడించారు.
శనివారం రోజున హైదరాబాద్ లోని లకిడికాపూల్ వద్ద సదరన్ ట్రావెల్స్ ప్రాంతీయ కార్యాలయాన్నీ సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి 17 నుండి అమలులోకి వచ్చిన 2025-2030 పర్యాటక రంగం పాలసీనీ అమలు పరచి అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణా రాష్ట్రాన్ని టాప్ 5 లో ఉంచడమే తమ ముందున్న లక్ష్యమని ఆయన చెప్పారు.
ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంతో పాటు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం ఈ పాలసీలో భాగమని ఆయన తెలిపారు.
ప్రస్తుతం గుర్తింపు పొందిన పర్యాటక స్థలాలలో మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం,జలపాతాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు,వారసత్వంగా గుర్తింపు పొందిన ప్రాంతాలు,ఏకోటూరిజం కేంద్రాలు,వెల్నెస్ కేంద్రాలతో పాటు క్రాఫ్ట్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు.
ఇవి గాక మరో 27 ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాల ఏర్పాటుకు రూట్ మ్యాప్ రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో తెలంగాణాకు తలమానికంగా నిలిచిపోయేలా ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, పాటు ప్రాంతీయ రింగ్ రోడ్ల వెంట డ్రై పోర్టులు,గోదావరి, కృష్ణా నదులపై రివర్ బెస్ట్ టూరిజం, నగరాలలో వాటర్ ఫ్రంట్ హబ్ లు వంటి ప్రత్యేకతలతో కూడిన పర్యాటక కేంద్రాలను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందన్నారు
దేశీయ, అంతర్జాతీయ ట్రావెల్ సంస్థలు కుటుంబ సభ్యులతో నిర్వహించే యాత్రలకు తెలంగాణా రాష్ట్రం కేంద్రంగా నిలిచేలా పాలసి రూపొందించబడిందన్నారు.
పర్యాటక కేంద్రాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రాల ప్రాముఖ్యతను వివరించి ప్రపంచస్థాయిలో నిలబడేలా చేయడం ప్రభుత్వ సంకల్పమన్నారు.
అందుకు గాను పతిష్టమైన పర్యాటక కార్యవర్గాన్ని నియమించి డెస్టినేషన్ మేనేజ్మెంట్ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు.
సదరన్ ట్రావెల్స్ గురించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత నమ్మకమైన నెట్ వర్క్ కలిగి ఉండి యాత్రికుల మన్ననలు పొందిన సంస్థగా పేరొందినదన్నారు.
అటువంటి సంస్థ హైదరాబాద్ కేంద్రంగా ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించడం శుభపరిణామంగా ఆయన అభివర్ణించారు.రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
తాను రాష్ట్రపతి భవన్ లో పనిచేస్తున్నపుడు ఈ సంస్థను దగ్గర ఉండి చూషన్నారు.ఇప్పటికే ఢిల్లీ,జైపూర్, అమరావతి లలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ హైదరాబాద్ లో ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన నాగార్జునసాగర్,రామప్ప,లక్నవరం వంటి పర్యాటక కేంద్రాల ప్రమోషన్ కు ఉపకరిస్తుందన్నారు.
పర్యాటక రంగంలో అభివృద్ధికి గాను రూపొందించిన పాలసీలో సదరన్ ట్రావెల్స్ భాగస్వామ్యం కావాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వాహకులకు సూచించారు.

ప్రజాబలం

10 ఆగస్ట్ 2025 ఆదివారం

## శాంతిదూత కాదు.. యుద్ధ పిపాసి

ఒకసారి ఓడి నాలుగేళ్ళ తర్వాత తిరిగి అధికారంలోకి వచ్చి, అమెరికా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టడం చాలా అరుదైన అంశం. అలాంటి అరుదైన అవకాశం దక్కిన అమెరికా అధ్యక్షుల్లో గ్రోవర్ క్లీవ్ లాండ్ ఒకరు కాగా, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరొకరు. ట్రంప్ రెండవసారి అధికారంలోకి రావడానికి అమెరికాలో స్థిరపడ్డ భారతీయులూ తమవంతు కృషిచేసారు. ఎన్నికల వరకు భారత్ తన మిత్రదేశం, మోడీ తన మిత్రుడంటూ పొగిడిన ట్రంప్‌కు అధికారం రాగానే అహం నెత్తికెక్కింది. అక్రమ వలసదారులంటూ అత్యంత చులకన చేసి, కొంత మంది భారతీయులకు సంకెళ్ళు వేసి యుద్ధ విమానాల్లో భారత్‌కు పంపించి, అత్యంత అవమానకరంగా ప్రవర్తించిన ట్రంప్ భారత్‌పై ఇంకా తన అక్కసును వెళ్ళగక్కుతూ భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని ప్రయత్నించడాన్ని ప్రపంచ దేశాలన్నీ గుర్తించాలి. అధ్యక్ష ఎన్నికల ముందు వరకు రష్యాకు అనుకూలంగా, పుతిన్ కు రహస్య మిత్రుడిగా పేరొందిన ట్రంప్ తన అవసరం తీరగానే రష్యా పైన, రష్యాకు చిరకాల మిత్రదేశమైన భారత్‌పైన అసూయతో రగిలిపోతూ, టారిఫ్‌ల రూపంలో అర్థరహితమైన ఆంక్షలు విధించడం అనైతికం. ఏఏదేశాలు ఎవరితో స్నేహం చేయాలో, ఎవరి వద్ద ఆయుధాలు కొనాలో నిర్ణయించడానికి అమెరికాకున్న హక్కేమిటి? అర్హతలేమిటి? ప్రపంచాన్ని శాసించమని ట్రంప్‌కు ఎవరు అధికారమిచ్చారు? ఇతర దేశాలపై అమెరికా కర్ర పెత్తనమేమిటి? ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా ప్రత్యక్ష, పరోక్ష ప్రమేయం కారణం కాదా? రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి అమెరికా నాయకత్వంలోని నాటో దేశాల నిర్వాకమే మూల కారణం.

రష్యాతో చమురు ఒప్పందం కుదుర్చుకోవడమే భారత్ చేసిన తప్పిదంగా అమెరికా భావించడం, భారత్ రష్యాతో ఆయుధ, ఇతర వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం మానుకోకపోతే అధిక టారిఫ్‌లు విధిస్తానని ప్రకటించి, అనుకున్న విధంగానే భారత్‌పై రెండు విడతలుగా 50% వరకు సుంకాలు విధించడం, ఇదే సందర్భంలో చిరకాల ప్రత్యర్థిగా భావించే చైనాపై కేవలం 30 శాతం టారిఫ్ విధించి, టారిఫ్ అమలుకు ఎక్కువ గడువును ప్రకటించడం ట్రంప్ ద్వంద్వ ప్రమాణాలకు దర్పణం పడుతున్నది. మిత్ర దేశమంటూనే భారత్‌కు వెన్నుపోటు పొడవడం ద్వారా ప్రపంచానికి ట్రంప్ ఇచ్చే సంకేతమేమిటి? భారత్ ఆర్థికంగా బలపడకూడదనే ఏకైక లక్ష్యమే ట్రంప్‌లో అగుపిస్తున్నది. రష్యాఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కు సంబంధం ఏమిటి? భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కలిగి ఉండడం వలన రష్యా ఆర్థికంగా బలపడి ఉక్రెయిన్‌పై యుద్ధం చేయగలుగుతుందనే ట్రంప్ వాదన సత్యదూరం. ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఆయుధ సహకారం అందించకపోతే ఇన్ని సంవత్సరాలుగా ఉక్రెయిన్ రష్యాతో యుద్ధం చేయగలిగి ఉండేదా? నాటోలో చేరాలనే జెలెన్ స్కీ నిర్ణయమే పుతిన్ ఆగ్రహానికి, ఉక్రెయిన్‌తో యుద్ధానికి మూలకారణం. ఇప్పటికైనా ఉక్రెయిన్ అధ్యక్షుడు తమ దేశం నాటోలో చేరబోదనే హామీ ఇవ్వగలడా? అమెరికా అందుకు ఉక్రెయిన్ ను ఒప్పించగలదా? ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి చరమగీతం పలుకుతానని ప్రగల్భాలు పలికిన డొనాల్డ్ ట్రంప్, యుద్ధం ఆపలేక చివరికి ఉరిమురిమి మంగళం మీద పడినట్టు నెపమంతా భారత్‌పై నెట్టి, ప్రతీకార సుంకాలతో భారత్‌ను బెదిరించడం దశాబ్దాల ప్రజాస్వామ్య అమెరికా చరిత్రకు మాయనిమచ్చ. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీనుంచి తప్పుకుని ట్రంప్‌కు మద్దతునిచ్చిన రిపబ్లికన్ పార్టీ నాయకురాలు నిక్కీ హేలీ భారత్‌పై ట్రంప్ విధిస్తున్న వాణిజ్య సుంకాలను తప్పుబడుతూ, భారత్ వంటి బలమైన దేశంతో సంబంధాలను తెంపుకోరాదని సూచించడం గమనార్హం. అమెరికాలో ఇప్పటి వరకు ఎంతో మంది అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు.

కాని ట్రంప్ వంటి నాయకుడొస్తే ఏం జరుగుతుందో బహుశా అమెరికన్లు ఊహించి ఉండరు. ఇప్పటివరకు తాను ఆరు యుద్ధాలను ఆపానని, తాను లేకపోతే అణ్వాయుధ యుద్ధం జరిగి ఉండేదని, భారత్- పాక్ మధ్య కూడా తానే మధ్యవర్తిత్వం వహించి, యుద్ధాన్ని నివారించానని ట్రంప్ పదేపదే పేర్కొనడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఇంతగా దిగజారిపోవడం సిగ్గుచేటు. ఉగ్రవాద దేశమైన పాక్‌కు మద్దతునీయడమే కాకుండా ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాక్ సైనికాధిపతి మునీర్‌తో కలిసి శ్వేతసౌధంలో విందారగించడం ట్రంప్ దిగజారుడు తనానికి నిదర్శనం. అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధించానని చెబుతున్న అమెరికా నేడు ఆర్థికంగా పతనమైపోయింది. ఇతర దేశాల బలహీనతలపై దెబ్బకొట్టి, కొర్రీలుపెట్టి పరాన్నజీవిలా మనుగడ సాగించే దుస్థితి అగ్రరాజ్యానికి ఏర్పడడం దౌర్భాగ్యం.తమ వద్దే ఆయుధాలు కొనాలని అమెరికా వాంఛించడం మూర్ఖత్వం. శాంతి వచనాలు వల్లించే అగ్రరాజ్యాధినేత ట్రంప్‌కు ఆయుధాలతో సంబంధమేమిటి? ఒక యుద్ధ పిపాసికి నోబెల్ శాంతి పొందాలన్న ఆశ, ఆరాటం ఎందుకు? అమెరికాపట్ల భారత్ జాగరూకత వహించాలి. భారత్‌పై కక్షతో అమెరికా అధ్యక్షుడు పాక్‌కు ఆయుధ ,ఆర్థిక సహాయం చేసే అవకాశముంది. ఆర్థికంగా పతనమై, ప్రజల తిరుగుబాటుతో ఛిన్నాభిన్నమవుతున్న పాక్‌కు అమెరికా వత్తాసు పలకడమేమిటి? భారత్ ఆర్థిక వ్యవస్థను మృత ఆర్థిక వ్యవస్థగా పేర్కొనడమే కాకుండా భారత్‌లో అమెరికా కంపెనీలు పెట్టుబడులు పెట్టవద్దని, భారతీయులకు ఉద్యోగాలివ్వరాదని ట్రంప్ బెదిరించడం హాస్యాస్పదం. అమెరికా ఆర్థిక వ్యవస్థలో భారతీయుల స్థానం కీలకమైనది. ఈ విషయాన్ని విస్మరించడం ట్రంప్ హ్రస్వదృష్టికి నిదర్శనం. అమెరికా ఆంక్షలకు తలొగ్గకుండా, భారత్ ఎప్పటి మాదిరిగానే రష్యాకు మిత్రదేశంగా మెలగాలి. అమెరికా దురహంకారానికి లొంగకుండా భారత్ అన్ని రంగాల్లో స్వావలంబన సాధించాలి.

# పోలీసులకు రాఖీ పట్టిన హోంమంత్రి అనిత





విశాఖపట్నం రక్షా బంధన్ సందర్భంగా విధి నిర్వాహణలో ఉన్న పోలీసులకు హోం మంత్రి అనిత రాఖీ కట్టారు. విశాఖ ఎం.వి.పి నుండి ఉషోదయ జంక్షన్ వరకు హోం మంత్రి ఆటోలో ప్రయాణించారు. ఆటో డ్రైవర్ యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. ఆటోడ్రైవర్ గిరీష్ కు రాఖీ కట్టారు. అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి,రాఖీ కట్టారు. కానిస్టేబుల్ కొర్లయ్యకు ధైర్యం చెప్పారు.

## ఖైదీలకు రాఖీలు కట్టిన మంత్రి అనిత

విశాఖపట్నం రాఖీ పౌర్ణమి సందర్భంగా హోం మంత్రి అనిత విశాఖ కేంద్ర కారాగారానికి వెళ్లారు. యువ ఖైదీలకు రాఖీలు కట్టారు. 30 మంది ఖైదీలకు రాఖీ కట్టారు. గంజాయి రవాణాలో పట్టుబడిన ఖైదీలకు అవగాహన కల్పించారు. యువత మంచి,చెడులను తెలుసుకోవాలి. తెలిసి తెలియని వయస్సులో ఈజీమనీ కోసం ఆలోచిస్తే, జీవితాలు నాశనం అయిపోతాయి. బంగారు భవిష్యత్తులను నాశనం చేసుకోకండి. ఖైదీల జీవితాల్లో మార్పు రావాలి. బ్రతకడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నాం. వచ్చే సంవత్సరం మీరంతా మీ ఇంటి దగ్గర రాఖీపౌర్ణమి జరుపుకోవాలని మంత్రి అన్నారు. తరువాత ఆమె జైళ్లశాఖ అధికారులకు రాఖీలు కట్టారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి, మరొకరికి గాయాలు



బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు ఫైర్ ఆఫీస్ వెనక సుమిత్రానగర్ లో నివాసముండే మహమ్మద్ (20) ఆకాష్ అనే ఇద్దరు యువకులు ఈరోజు ఉదయం బద్వేల్ నుండి బయలుదేరి నెల్లూరుకి వెళ్లారు, నెల్లూరులోని ఓ స్కూల్లో పిల్లలను చేర్పించి తిరిగి నెల్లూరు నుండి బద్వేల్ కి వస్తు ఉండగా మర్రిపాడు వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొండంతో అక్కడికి అక్కడే మహమ్మద్ (20) అనే యువకుడు మృతి చెందారు, ఆకాస్ అనే యువకునికి గాయాలయ్యాయి, వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియవలసి ఉంది

# మంగళగిరి ఆడపడుచులు నా అక్కాచెల్లెళ్లు!

### మీ ఆశీస్సులతో మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దుతా

### మంత్రి లోకేష్ కు రాఖీలు కట్టిన మంగళగిరి మహిళలు



ఉండవల్లి: నాకు సొంతంగా అక్కలు, చెల్లెళ్లు లేరు, మంగళగిరి మహిళలు నా అక్కాచెల్లెళ్లు, ఈరోజు మీరంతా రాఖీకట్టి నాకు అందించిన ఆశీస్సులు కొండంత బలాన్నిచ్చాయి, మీ ఆశీస్సులతో మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెం.1గా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని మంగళగిరి నియోజకవర్గానికి చెందిన మహిళలు ఉండవల్లి నివాసానికి వచ్చి మంత్రి లోకేష్ కు రాఖీలు కట్టి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరి ఆడబిడ్డలందరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. 2019 ఎన్నికల్లో నేను తొలిసారిగా పోటీచేసినపుడు 5,300 ఓట్లతో ఓటమిచెందాను. అప్పుడు నా రాజకీయ ప్రత్యర్థులు నన్ను విమర్శించడమేగాక కొడుకును గెలిపించుకోలేక పోయావంటూ చంద్రబాబు గారిని కూడా అవమానించారు. అయితే ఓడిన చోటే గెలవాలన్న పట్టుదలతో పనిచేశాను. సొంత నిధులతో 26 అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేసి మీ అందరి అభిమానాన్ని చూరగొన్నాను. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో మంగళగిరిలో నన్ను రాష్ట్రంలోనే 3వ అతిపెద్ద మెజారిటీతో గెలిపించి విమర్శించిన వారి నోళ్లు మూయించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాను. ఆనాడు ఇచ్చిన హామీల్లో ప్రధానమైనది ప్రభుత్వభూముల్లో నివసించే వారికి శాశ్వత ఇళ్లపట్టాలు. తొలి ఏడాదిలోనే దాదాపు 3వేలమందికి పైగా వెయ్యికోట్ల విలువైన ఆస్తిని పంపిణీచేసి మాట నిలబెట్టుకున్నా. త్వరలోనే మరోవిడత ఇళ్లపట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాను. ఇందులో ప్రధానమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజి, విద్యుత్, గ్యాస్ పైప్ లైన్ల ఏర్పాటు, 100 పడకల ఆసుపత్రి, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు వంటివి పురోగతిలో ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశాన వాటికల నిర్మాణం, పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. ఇలా ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకోవడానికి నిరంతరం కృషిచేస్తున్నాను. మీరు ఇచ్చిన భారీ మెజారిటీ నాలో మరింత బాధ్యతను పెంచాయి. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రెట్టింపు కష్టపడుతున్నా. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా. మీ అందరి సహకారంతో మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా పని చేస్తున్నారు! మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ గత రాఖీ పండుగ నాడు ఒక్క రోజే 63 లక్షల మందిని బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేశారు. గత రాఖీకి మూడు రోజుల్లోనే రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారు. ఈ రాఖీకి కూడా అదే రీతిలో సిబ్బంది పనిచేస్తున్నారు. సోదరభావానికి ప్రతీకైన రాఖీ పండుగను త్యాగం చేసి నిబద్దత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకుంటూ..ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సోదరులకు రాఖీలు కడుతున్నారు వారందరికీ నా అభినందనలు. ప్రజా రవాణా వ్యవస్థను ప్రొత్సహిస్తోన్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు రాఖీ పండుగ శుభాకాంక్షలు.

# మద్యం కేసులో జగన్ ఫ్యామిలీ



విజయవాడ, ఆగస్టు 9, ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో.. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటయింది. దాదాపు ఈ కేసులో 40 మంది వరకు నిందితులు ఉన్నారు. ఓ 12 మంది అరెస్టు అయ్యారు. మరి కొంతమంది పరారీలో ఉన్నారు. ఈ కేసులో ఏ 5 నిందితుడిగా ఉన్నారు విజయసాయిరెడ్డి. ఆయన అరెస్టు ఇంతవరకు జరగలేదు. ఈ కేసులో తొలుత అరెస్ట్ అయ్యారు రాజ్ కసిరెడ్డి. అనంతరం వైసీపీ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా పని చేసిన ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సన్నిహితుడు బాలాజీ గోవిందప్ప రెస్ట్ అయ్యారు. అటు తర్వాత మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అదుపులోకి తీసుకుంది సిట్. అక్కడకు కొద్ది రోజులకే రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. దీంతో ఇక తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం నడిచింది. అయితే ఈ కుంభకోణంలో జగన్ కుటుంబ సభ్యులకు సైతం ప్రముఖంగా వినిపించాయి.తొలి ఛార్జ్ షీట్లో జగన్మోహన్ రెడ్డి పేరు ప్రస్తావనకు తరచూ వచ్చింది. దీంతో అంతిమ లబ్ధిదారుడు ఆయనేనన్న టాక్ వినిపించింది. జగన్ అరెస్టు జరుగుతుందని కూడా ప్రచారం జరిగింది. అయితే ఇది రాజకీయ కక్షపూరిత కేసుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానించింది. ఈ కేసు నిలబడదని కూడా చెప్పుకొచ్చింది. కానీ ప్రత్యేక దర్యాప్తు బృందం లోతైన విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో లిక్కర్ కుంభకోణంలో ఉన్న నిందితులకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో దర్శనం ఇచ్చాయి. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేష్ నాయుడు డబ్బుల నోట్ల కట్టలు లెక్కబెడుతూ కనిపించిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. మరోవైపు చార్టెడ్ ఫ్లైట్లో ప్రముఖ హీరోయిన్ తో ఉన్న సెల్ఫీ కూడా హల్చల్ చేసింది. ప్రత్యేక విమానంలో డబ్బుల నోట్ల కట్టలు తరలిస్తున్న ఫోటోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇవన్నీ మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన సొమ్ము అని.. తాడేపల్లి ప్యాలెస్ కు తరలించే ప్రయత్నంలో భాగంగా చిక్కిన ఫోటోలేనని టిడిపి కూటమి ఆరోపిస్తోంది. అయితే సిట్ చేతికి ఇలాంటి ఫోటోలు, వీడియోలు చాలా చిక్కినట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఈ లిక్కర్ కుంభకోణంలో ప్రధాన నిందితులంతా జగన్మోహన్ రెడ్డికి బంధువులేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి అని అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆయన జగన్మోహన్ రెడ్డికి సమీప బంధువు అని టిడిపి సీనియర్ నేత ఆనం వెంకట రమణారెడ్డి వెల్లడించారు. 2019 ఎన్నికలకు ముందు రాజ్ కసిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా చేరిన మరుక్షణం ఆయన జగన్మోహన్ రెడ్డి కోటరీలో చేరిపోయారు. మద్యం కంపెనీలు నిర్వహించే రాజ్ కసిరెడ్డికి జగన్ ఈమధ్య కుంభకోణం బాధ్యతలు అప్పగించినట్లు వెంకట రమణారెడ్డి ఆరోపించారు. అయితే రాజ్ కసిరెడ్డి ఎవరో కాదని.. వైయస్ సుజాత రెడ్డి స్వయానా అల్లుడని సంచలన ప్రకటన చేశారు ఆనం. స్వయానా మేనత్త అల్లుడు కావడం, మద్యం వ్యాపారంలో అనుభవం ఉండడంతోనే జగన్ తన కోటరీలోకి రాజ్ కసిరెడ్డిని తీసుకొచ్చారని టిడిపి నేత తాజాగా ఆరోపించారు. తద్వారా ఈమద్యం కుంభకోణంలో వైయస్ కుటుంబ సభ్యుల హస్తం ఉందని ఆరోపిస్తోంది తెలుగుదేశం పార్టీ.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీని మార్చారు. ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలు నడిపింది. ఈ తరుణంలో మద్యం తయారు చేసే కంపెనీలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. డిస్టలరీలను సైతం తమ చెప్పు చేతల్లోకి తెచ్చుకొని.. భారీగా కమిషన్లు దండుకున్నారని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అనుమానం వ్యక్తం చేసింది. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. దాదాపు 18 వేల కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని.. 3500 కోట్ల రూపాయలు వైసీపీ నేతలు కొల్లగొట్టారని సీట్ తేల్చింది. అయితే ఈ మొత్తం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు జగన్ అన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే మద్యం కుంభకోణమే అన్నదే జరగలేదని వైసిపి ఆరోపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డికి రాజ్ కసిరెడ్డి సమీప బంధువు అని తేలడం మాత్రం కొత్త మలుపు తిరిగినట్లు అయింది. ఈ అంశాన్ని టిడిపి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికైతే మద్యం మకిలి జగన్ కుటుంబానికి అంటిందన్నమాట. చూడాలి మరి ఏం జరుగుతుందో..?

# రొయ్యల సాగుకు అమెరికా షాక్

ఏలూరు, ఆగస్టు 9, అమెరికా రొయ్యల దిగుమతులపై అదనంగా 25% సుంకం విధించడంతో భారతదేశంలోని ఆక్వా రైతులకు, వ్యాపారులకు భారీ దెబ్బ తగిలింది. ఈ కొత్త సుంకాల వల్ల దేశంలో రొయ్యల సాగు రంగం భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన నెలకొంది. మన రొయ్యల ధరలు పెరిగితే, ఈక్వెడార్ లాంటి దేశాలు ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే భారత్ ఎలాంటి చర్యలు తీసుకోవాలి?ఇప్పటికే మన దేశ రొయ్యల ఎగుమతులపై అమెరికా 8% వరకు యాంటీ-డంపింగ్, కౌంటర్‌వైలింగ్ సుంకాలను విధిస్తోంది. ఇప్పుడు కొత్తగా విధించిన 25% సుంకం కలవడంతో మొత్తం పన్ను భారం 33%కి పెరిగింది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న ఈ టారిఫ్‌లను ప్రకటించడానికి ముందు ఈ సుంకం కేవలం 7.5% మాత్రమే ఉండేది.2011 నుంచి 2023 వరకు, భారత రొయ్యల సాగు రంగం ఏటా సగటున 18% వృద్ధిని నమోదు చేసింది. ఈ అద్భుతమైన వృద్ధికి ప్రధాన కారణం ఎగుమతులే. ముఖ్యంగా అమెరికా నుంచి ఉన్న అధిక డిమాండ్ ఈ వృద్ధికి కీలక పాత్ర పోషించింది.2023-24లో భారతదేశం అమెరికాకు $2.5 బిలియన్ల విలువైన రొయ్యలను ఎగుమతి చేసింది. ఇది అమెరికా మొత్తం రొయ్యల దిగుమతుల్లో దాదాపు 38% వాటా. ఈక్వెడార్ (21%), ఇండోనేషియా (17%), వియత్నాం (11%) మన తర్వాత స్థానాల్లో ఉన్నాయి.అయితే, ఇప్పుడు పోటీ తీవ్రంగా మారింది. ఈక్వెడార్ ప్రస్తుతం 18% సుంకాన్ని మాత్రమే ఎదుర్కొంటోంది. ఇండోనేషియాకు 35% నుంచి 25.3%కి, వియత్నాంకు 46% నుంచి 20%కి సుంకాలు తగ్గాయి.భారత్‌కు మాత్రం సుంకం 33%కి చేరడంతో, మన అతిపెద్ద పోటీదారు అయిన ఈక్వెడార్‌తో పోలిస్తే 14-15 శాతం ప్రతికూలత ఏర్పడింది. ఈ భారీ సుంకాల అంతరం అమెరికా మార్కెట్‌లో మన పోటీతత్వాన్ని, వాటాను తగ్గించే ప్రమాదం ఉంది. దీనివల్ల మన ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ కంపెనీలు, రైతులపై తీవ్ర ఒత్తిడి పడుతుంది.ఈ సుంకాల పెంపుకు ముందే భారత దేశంలో రొయ్యల రైతులు అధిక ఉత్పత్తి ఖర్చులతో సతమతమవుతున్నారు. మొత్తం ఉత్పత్తి ఖర్చులో 60% వరకు రొయ్యల మేతకే పోతుంది. గత మూడేళ్లలో మేత ధరలు 25-30% పెరిగాయి. దీనికి కారణం చేపల పిండి, సోయాబీన్ వంటి మేత పదార్థాల ధరలు పెరగడం, రూపాయి విలువ తగ్గడం.తెల్ల రొయ్య సాగు చేసే చిన్న, మధ్య తరగతి రైతులకు సగటు ఉత్పత్తి ఖర్చు కిలోకు ?280-?300కి చేరింది. అయితే, కిలో సగటు అమ్మకపు ధర ?340 నుంచి ?360 మధ్య ఉంది. దీంతో లాభాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒకవేళ అమ్మకపు ధర ?280 కన్నా తగ్గితే, చాలా మంది రైతులు నష్టాల్లో కూరుకుపోతారు.ప్రస్తుతం పండుగల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఎగుమతి కోసం స్టాక్ చేస్తున్న నేపథ్యంలో, భారత ఎగుమతిదారులు ఈ అదనపు సుంకాల భారాన్ని భరించాల్సి రావచ్చు. ఇది వారి లాభాలను మరింత తగ్గిస్తుంది. చివరికి ఈ ప్రభావం తక్కువ లాభాలతో పనిచేస్తున్న రైతులపై పడుతుంది.ఈ సంక్షోభం దేశంలో రొయ్యల సాగుకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. మన రాష్ట్రం దేశంలో మొత్తం రొయ్యల ఉత్పత్తిలో 82% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. ఆ తర్వాత ఒడిశా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాలు ఉన్నాయి.ఇది కేవలం తీర ప్రాంతాలకే పరిమితం కాదు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద హర్యానా, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో ఉప్పునీటి ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహిస్తున్నారు. ఈ రాష్ట్రాల్లోని రైతులు తమ లవణీయత గల భూములను సాగుకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఎగుమతులు నిలిచిపోతే, కొత్తగా ఈ రంగంలోకి వచ్చిన ఈ రైతులు అమెరికా సుంకాలు తగ్గించడం కోసం ప్రభుత్వం చర్చలు జరపడం ఒక మార్గం. ఒకవేళ అధిక సుంకాలు కొనసాగితే, భారత్ ఈ సంక్షోభాన్ని ఒక హెచ్చరికగా తీసుకోవాలి.రొయ్యల ఎగుమతి మార్కెట్లను విస్తరించుకోవాలి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలి, దేశీయంగా రొయ్యల వినియోగాన్ని ప్రోత్సహించాలి.అమెరికాను మించి తూర్పు ఆసియా, యూరోపియన్ యూనియన్, యూకే, పశ్చిమ ఆసియా లాంటి మార్కెట్లపై దృష్టి పెట్టాలి. ఇటీవల భారత్-యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలోని సుంకాల ప్రయోజనాలను ఉపయోగించుకుని యూకేకు రొయ్యల ఎగుమతులను పెంచుకునే అవకాశం ఉంది.రొయ్యలకు బ్రాండింగ్ కల్పించి, విదేశీ మార్కెట్లలో అభివృద్ధి చేయడంలో మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ కీలక పాత్ర పోషించవచ్చు. చిన్న రైతులకు రుణ సౌకర్యాలు, బీమా సౌకర్యాలు మెరుగుపరచాలి.దేశంలో రొయ్యల వినియోగాన్ని పెంచడం కూడా అంతే అవసరం. రొయ్యల పోషక విలువలను ప్రచారం చేయడం ద్వారా భారతీయ మాంసాహార ప్రియులకు చేరువ చేయవచ్చు.

# ఒంగోలులో రోడ్డు ప్రమాదం
# ముగ్గురు మృతి... కొందరికి తీవ్ర గాయాలు

ఒంగోలు ప్రకాశం జిల్లా చాకిచెర్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యాన్ను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. అందిన సమాచారం... రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు.. పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్త గణేష్ ని పాడు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. తిరుమల తిరుపతి వెళుతుండగా స్వామివారి దర్శనం ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది

## శ్రీవారిని దర్శించుకున్న స్వచ్ఛంద్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్

తిరుమల స్వచ్ఛంద్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్ శనివారం శ్రీవారిని దర్శించుకున్నారు.అయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీవారికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వచ్చానని అన్నారు.

పది కాలల పాటు చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించాలని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్న. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొంది? అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికీ అందాలని కోరుకున్న.

రాష్ట్రప్రజల సంక్షేమం పాలన అందించే శక్తిని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పీఎం మోదీకి శక్తిని ఇవ్వాలని కోరుకున్నానని అన్నారు.

# లీజుకు ఏపీటీడీసీ హోటళ్లు, రిసార్ట్‌లు

విజయవాడ, ఆగస్టు 9, పర్యాటకాభివృద్ధికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 22 ఏపీటీడీసీ హోటళ్లు, రిసార్ట్‌లను 33 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వాలని నిర్ణయించింది. ఆరు క్లస్టర్లుగా విభజించి టెండర్ల ద్వారా ప్రైవేట్ సంస్థలకు అప్పగించనున్నారు. పర్యాటకులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. అలాగే ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగాలు పోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ)కి చెందిన 22 హోటళ్లు, రిసార్ట్‌ల నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఆరు క్లస్టర్లలోని ఈ హోటళ్లను 33 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వనున్నారు. టెండర్ల ప్రక్రియను పూర్తి చేయడానికి ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు ప్రభుత్వం అధికారం ఇచ్చింది. పర్యాటకులకు మంచి వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేట్ సంస్థల నుంచి వచ్చే స్పందనను (ప్రీ బిడ్ సమావేశాల్లో) బట్టి టెండర్ల ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసే అధికారాన్ని ఎండీకి ప్రభుత్వం ఇచ్చింది.తాజాగా కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. హోటళ్లు, రిసార్ట్‌ల నిర్వహణలో అనుభవం ఉన్న సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. లీజుకు తీసుకునే సంస్థలు స్థూల ఆదాయంలో 12% లేదా ఏపీటీడీసీ నిర్ణయించిన కనీస వార్షిక అద్దెలో ఏది ఎక్కువైతే దానిని చెల్లించాల్సి ఉంటుంది. దీనినే "ఇంటర్నల్ బెంచ్ మార్క్(ఐబీఎం)"గా నిర్ణయించారు. అంటే కనీసం 12% ఆదాయం లేదా నిర్ణీత అద్దె చెల్లించాల్సి ఉంటుంది.విశాఖపట్నం యాత్రి నివాస్, కళింగపట్నం హరితా బీచ్ రిసార్ట్‌లు ఉన్నాయి.ద్వారకా తిరుమల హరితా హోటల్, దిండి హరితా కోకోనట్ రిసార్ట్స్ ఉన్నాయి. సూర్యలంక హరితా హోటల్.. విజయవాడ హరితా హోటల్, బెర్మ్‌పార్క్.. విజయవాడ హరితా హోటల్ భవానీ ద్వీపం.. నాగార్జున సాగర్ హరితా హోటల్, విజయపురి సౌత్.. ఎత్తిపోతల ధ్యానబుద్ధ హరితా హోటల్ ఉన్నాయి.నెల్లూరు హరితా హోటల్.. శ్రీకాళహస్తి హరితా హోటల్ ,గండికోట హరితా హోటల్.. గండి హరితా హోటల్.. కడప హరితా హోటల్.. ఒంటిమిట్ట హరితా హోటల్కర్నూలు హరితా హోటల్, ఓర్వకల్లు హరితా హోటల్, మహానంది హరితా హోటల్.. అహోబిలం హరితా హోటల్.. లేపాక్షి హరితా హోటల్.. శ్రీశైలం హరితా హోటల్‌లు ఉన్నాయి. ఈ హోటల్స్‌లో మొత్తం 222 గదులు ఉన్నాయి.పర్యాటకులకు మంచి సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ హోటళ్లు, రిసార్టుల నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని నిర్ణయించారు. ఈ మేరకు త్వరలో బిడ్లను ఆహ్వానించనున్నారు. హోటళ్లలో వసతులు సరిగా లేకపోవడం, మంచి చెఫ్‌లు లేకపోవడం వంటి కారణాల వల్ల ఆదరణ తగ్గింది.. అందుకే ఈ మార్పు చేస్తున్నారు. కేరళలో కూడా ఇదే విధానం అమల్లో ఉందని అధికారులు చెబుతున్నారు. అక్కడ పర్యాటకులకు మంచి సదుపాయాలు అందుతున్నాయని అంటున్నారు. దీనివల్ల పర్యాటకుల ఆదరణ పెరుగుతుందని భావిస్తున్నారు.గండికోటను సందర్శించిన సీఎం చంద్రబాబు.. అబ్బో ఇన్ని సమస్యలు ఉన్నాయా!రాష్ట్రంలో ంఖుఅఆ హోటళ్ల ద్వారా ఏటా రూ.10 నుంచి రూ.15 కోట్ల ఆదాయం వస్తోంది. ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే ఈ ఆదాయం రూ.20 కోట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఆ హోటళ్లలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగం పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. వారి ఉపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామన్నారు. మరి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఏ మేరకు సక్సెస్ అవుతుందో చూడాలి మరి.

# విద్యుత్ వినియోగదారులకు మరో అవకాశం

విజయవాడ, ఆగస్టు 9, కరెంట్ వినియోగదారులకు ఏపీఈఆర్సీ మరోసారి అద్భుత అవకాశం కల్పించింది. అదనపు లోడును క్రమబద్ధీకరించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ గడువు పొడిగించింది. గృహ విద్యుత్ వినియోగానికి సంబంధించి విద్యుత్ అదనపు లోడును క్రమబద్ధీకరించుకునేందుకు తొలుత జూన్ 30 వరకూ సమయం ఇచ్చారు. అయితే ఈ పథకంపై సరైన అవగాహన లేకపోవటంతో చాలా మంది ఈ అవకాశాన్ని ఉపయోగించుకోలేకపోయారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అదనపు లోడు స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకునేందుకు డిసెంబర్ 31వ తేదీ వరకూ గడువు ఇచ్చింది. ఈలోపు అదనపు లోడ్ క్రమబద్ధీకరించుకున్నవారికి కరెంట్ ఛార్జీలలో 50 శాతం వరకూ రాయితీ అందించనున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ కార్యదర్శి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే విద్యుత్ అదనపు లోడ్ క్రమబద్ధీకరణ పథకంపై ప్రచారం, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.సాధారణంగా మనందరం ఇళ్లల్లో కరెంట్ బల్బులు, ఫ్యాన్లు, ఏసీలు, టీవీలు, కూలర్లు, ఫ్రిజ్‌లు వంటివి ఉపయోగిస్తూ ఉంటాం. దీంతో ఇళ్లల్లో కరెంట్ వాడకం రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో విద్యుత్ కనెక్షన్ కోసం అప్లై చేసుకున్న సమయంలో నమోదు చేసిన కరెంట్ లోడ్ కంటే ఈ మొత్తం దాటిపోతోంది. దీంతో ఈ అదనపు భారం రెగ్యులేటరీల మీద పడుతోంది. దీంతో విద్యుత్ సరఫరాలో సమస్యలు, లోఓల్టేజ్ ఇష్యూలు వస్తున్నాయి. దీంతో అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు అధికారులు అవకాశం కల్పిస్తున్నారు.అయితే సాధారణంగా గృహ విద్యుత్ వినియోగానికి సంబంధించి.. అదనపు లోడ్ కిలోవాట్‌కు డెవలప్‌మెంట్ ఛార్జీ కింద రూ.2 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే సెక్యూరిటీ డిపాజిట్‌గా రెండు వందల రూపాయలు.. దీనికి తోడు దరఖాస్తుకు రూ.50 కలిపి మొత్తంగా రూ.2,500 వరకూ వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుంది. అదనపు ఖర్చుల కింద మరో రూ.250 అధికం. అయితే అదే ఇప్పుడు ఉన్న పథకం ప్రకారం స్వచ్ఛందంగా విద్యుత్ అదనపు లోడ్ క్రమబద్ధీకరించుకునే వారు రూ.1,250 చెల్లిస్తే చాలు. అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు తొలుత జూన్ 30 వరకూ సమయం ఇచ్చారు. ఆ గడువు ముగిసిపోగా.. తాజాగా ఈ గడువును డిసెంబర్ 31 వరకూ పొడగించారు.

# కాంగ్రెస్ లోకి గల్లా ఫ్యామిలీ..

గుంటూరు, ఆగస్టు 9, ఏపీలోకాంగ్రెస్ బలోపేతం దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టిందా? భారీ వ్యూహం రూపొందిస్తోందా? ఈ విషయంలో ఏపీలో అధికార కూటమి కూడా అదే కోరుకుంటుందా? కాంగ్రెస్ పార్టీ బలపడితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీన పడుతుందని అంచనా వేస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా షర్మిల ఉన్నారు. అయితే ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడకపోవడంపై అనేక ఫిర్యాదులు వెళుతున్నట్లు తెలుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీలో ఒక బలమైన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీలోకి తెస్తే బాగుంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. వారికి తెచ్చి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే పార్టీ బలోపేతం కావడం ఖాయమని టాక్. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకత్వం ఆ కుటుంబంతో చర్చలు జరుపుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. మరోవైపు ఈ విషయంలో కూటమి సైతం అంతర్గతంగా సహకారం అందిస్తున్నట్లు సమాచారం.ఏపీలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని ఆదరణ ఉండేది. సుదీర్ఘకాలం ఈ రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్ పార్టీ. కానీ ఎన్టీఆర్ టిడిపిని ఏర్పాటు చేసిన నాటి నుంచి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటూ వచ్చింది. అయినా సరే టిడిపి ప్రభంజనాన్ని తట్టుకొని మరి నిలబడింది. అయితే ఇలా తట్టుకోవడం వెనుక బలమైన కుటుంబ నేపథ్యం ఉన్న నేతలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. అందులో పాతూరి రాజగోపాల్ నాయుడు ఒకరు. ఆయన కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు. కృషికర్ లోక్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి ఎమ్మెల్యే అయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరి రెండుసార్లు చిత్తూరు నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. ఆయన వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చారు గల్లా అరుణకుమారి. ఈమె అమర్ రాజా కంపెనీ ఫౌండర్ గల్లా రామచంద్ర నాయుడు భార్య. తండ్రి వారసత్వంగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా అయ్యారు. పదేళ్లపాటు మంత్రిగా కూడా కొనసాగారు. రాష్ట్ర విభజనతో 2014లో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆమె కుమారుడు గల్లా జయదేవ్ 2014, 2019లో గుంటూరు ఎంపీగా గెలిచారు. 2024 ఎన్నికలకు ముందు క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు.ప్రస్తుతం గల్లా కుటుంబం రాజకీయంగా సైలెంట్ గా ఉంది. అయితే ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో ఏ పీసీసీ అధ్యక్షులపై కూడా ఈ స్థాయిలో ఫిర్యాదులు లేనట్లు తెలుస్తోంది. షర్మిల సీనియర్లను కలుపుకొని వెళ్లడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఆమె బాధ్యతలు తీసుకుని దాదాపు రెండేళ్లు అవుతోంది. పార్టీ నుంచి బయటకు వెళ్లిన నేతలే తప్ప.. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే నాయకులు కనిపించడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో గల్లా ఫ్యామిలీని కాంగ్రెస్ పార్టీలోకి తెచ్చి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే మేలన్న నిర్ణయానికి హై కమాండ్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పెద్దలు గల్లా కుటుంబంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని.. ఏపీలో మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని వారితో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.అయితే ఈ విషయంలో చంద్రబాబుసహకారం కూడా కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గల్లా జయదేవ్ తో పాటు అరుణకుమారి చంద్రబాబుకు సన్నిహితులు. వారి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. అయితే 2018లో బిజెపితో కటీఫ్ చెప్పింది టిడిపి. 2019 ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూడడంతో తెలుగుదేశం పార్టీ బిజెపికి టార్గెట్ అయింది. ఈ క్రమంలోనే పారిశ్రామికవేత్త అయిన గల్లా జయదేవ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంతోనూ.. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంతోనూ ఇబ్బందులు పడ్డారు. అందుకే క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై ప్రకటించారు. అయితే ఓ పారిశ్రామికవేత్తగా, చరిష్మ ఉన్న కుటుంబం గా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీసుకుంటే తప్పకుండా ఆ ప్రభావం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై పడుతుంది. కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకుడు వస్తే వైసీపీలో అసంతృప్తి నేతలు సైతం ఆ పార్టీలో చేరే అవకాశం ఉంది. అందుకే ఈ విషయంలో చంద్రబాబు సైతం ఒప్పిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# వైరల్ అయిన డీఈవో డ్యాన్స్

కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. శామ్యూల్ పాల్ మహిళా టీచర్లతో చేసిన డ్యాన్స్ వైరల్ అవుతోంది. పి.జి.టి.ఎస్ ట్రైనింగ్ సందర్భంగా మహిళ టీచర్లతో కలసి అయన డ్యాన్స్ చేసారు.

ఇలాంటి నృత్యాలతో కర్నూలు డీఈవో తెలుగు సంస్కృతిని, విద్యాశాఖ పరువు ప్రతిష్టలను మంటగలిపారని కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏపి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని వారు అంటున్నారు.

# వరుస అల్పపీడనాలు... రెయిన్ అలెర్ట్

విశాఖపట్టణం, ఆగస్టు 9, ఉత్తర అంతర కర్ణాటక ప్రాంతం , దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ పై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. సగటు సముద్ర మట్టానికి 1.5 ఉ 3.1 కి.మీ మధ్య ఎత్తులో విస్తరించింది. దక్షిణ కోస్తా? ఆంధ్రప్రదేశ్ నుండి ఉత్తర శ్రీలంక వరకు తమిళనాడు తీరం మీదుగా సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ఉత్తర-దక్షిణ ద్రోణి విస్తరించి ఉంది. ఆగష్టు 13, 2025 నాటికి వాయువ్య బంగాళాఖాతం , దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది.

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ఉ యానాం :-

ఈరోజు:-

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

రేపు, ఎల్లుండి:-

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్:-

ఈరోజు , రేపు :-

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

ఎల్లుండి:-

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

రాయలసీమ:-

ఈరోజు, రేపు:-

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

ఎల్లుండి:-

తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

# విమానాలు ఎందుకు రద్దవుతున్నాయి...

న్యూయార్క్, ఆగస్టు 9, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలను విధించే పనిలో ఉండగా.. మరోవైపు ఆ దేశంలో ప్రయాణ సాధనాల్లో అంతరాలు ఏర్పడుతున్నాయి. తాజాగా అమెరికాలోని కొన్ని విమాన సర్వీసులు ఆలస్యంగా సాగగా.. మరికొన్ని విమానాలు పూర్తిగా రద్దయ్యాయి. ప్రపంచంలోని పని దేశాలతో సంబంధాలు ఉన్న అమెరికాలో ఇలాంటి పరిస్థితి ఎదురు కావడం వల్ల చాలా దేశాలకు సమస్యలు ఏర్పడ్డాయి. ఎందుకంటే ఈ విమాన సర్వీసుల ద్వారా కేవలం ప్యాసింజర్స్ మాత్రమే కాకుండా కొన్ని వస్తువుల రవాణా కూడా నిలిచిపోయింది. 800 విమానాలు రద్దు అయినట్లు తెలుస్తోంది. హ్యూస్టన్ లోని టెర్మినల్ మొత్తం ప్రయాణికులతో నిండిపోయింది. ట్రాక్ లపై ఎక్కడికక్కడే విమానాలు నిలిచిపోయాయి. అయితే విమానాలు రద్దు కావడానికి సాంకేతిక సమస్యలే కారణమని యునైటెడ్ ఎయిర్లైన్స్ సంస్థ తెలిపింది. ఇప్పటివరకు జరిగిన సాంకేతిక సమస్యలను పరిష్కరించే పనిలో ఉన్నట్లు ఆ సంస్థ అధికారికంగా తెలిపింది.విమానాలు రద్దు కావడంతో ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేటర్ కూడా స్పందించింది. విమానాల రద్దుకు సాంకేతిక సమస్య అని యునైటెడ్ సంస్థ పేర్కొన్నట్లు.. ఎఫ్ ఏ ఏ పేర్కొంది. అయితే ఒక్కచోట ఈ సమస్య ఉండడంతో దేశవ్యాప్తంగా విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఆదేశించామని తెలిపింది. మొత్తంగా 826 విమాన సర్వీసుల్లో అంతరాయం కలగగా.. 23 విమానాలు పూర్తిగా రద్దు అయినట్లు అమెరికా మీడియా పేర్కొంది. విమానాల రద్దుతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

అయితే ఈ విమానాలు తిరిగి కొనసాగించడానికి సమయం పడుతుందని తెలపడంతో ప్రయాణికులు టెర్మినల్స్ లో నిరీక్షిస్తున్నారు.అయితే చికాగోలోని ఎయిర్లైన్స్ విమాన సంస్థలు ఒక ప్రకటనలు విడుదల చేశాయి. ప్రయాణికుల సౌకర్యార్థం కోసమే విమానాలను రద్దు చేశామని చెప్పారు. సాంకేతిక సమస్యల వల్ల 35% విమానాలు ఆలస్యంగా నడుస్తాయని.. ఆరు శాతం విమానాలు పూర్తిగా రద్దు చేశామని తెలిపారు. ప్రయాణికుల భద్రతా కోసమే ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని వారు పేర్కొన్నారు.

మరో ఎయిర్లైన్స్ సంస్థ స్పందిస్తూ ప్రయాణికులకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు చెబుతూనే.. మంచి కోసమే విమానాల సర్వీసులు రద్దు చేశామని తెలిపింది.

కవైపు భారత్, అమెరికాల మధ్య సుంకాల విషయంలో చర్యలు కొనసాగుతున్న వేళ ఒక్కసారిగా ఇలా విమానాలు రద్దు కావడంపై ప్రయాణికులతో పాటు అమెరికాలో ఉండే భారతీయులు ఆందోళన చెందుతున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ చేసుకుంటున్న తరుణంలో ఇప్పటివరకు భారత్ పై ఉన్న 25% నుంచి 50% వరకు సుంకాలు పెంచినట్లు ట్రంపు తెలిపారు. అయితే ఇదే సమయంలో విమాన సర్వీసులు రద్దు కావడంపై తీవ్ర చర్చ సాగుతోంది.

# సేమ్ డే శ్రీ వాణి ద్వారా దర్శనం...

తిరుమల, ఆగస్టు 9,తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్రత్యేకంగా వీఐపీల సౌకర్యార్థం అమలు చేస్తున్న శ్రీవాణి టిక్కెట్ల కేటాయింపులను భక్తులకు మరింత చేరువ చేసే దిశగా మెరుగైన సౌకర్యాలను అందించేందుకు టీటీడీ ఆధునిక పద్ధతులను అలంబిస్తోంది. ఆఫ్లైన్ విధానంలో ప్రతిరోజు 800 టికెట్లను తిరుమలలో కేటాయిస్తున్న పద్ధతిని భక్తులకు సౌకర్యవంతంగా ఇటీవలే మార్పులు చేపట్టారు. 10.500 రూపాయలు చెల్లిస్తున్న ఈ సౌకర్యాల కల్పనలో టీటీడీ అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ వెంకయ్య చౌదరి భక్తుల ఇబ్బందులను స్వయంగా పరిశీలించి అధ్యయనం చేసిన అనంతరం ఇకపై శ్రీవాణి టికెట్లను క్యూ లైన్ లో గంటలు తరబడి వేచి ఉండి ఇబ్బందులు పడకుండా భక్తులకు సుదర్శనం టోకెన్ల కంకణాల తరహాలో భక్తులకు ముంజేతికి డిజిటల్ టోకెన్లను కట్టేలాగా నిర్ణయం తీసుకున్నారు.ఉదయాన్నే ఈ టోకెన్లు పొందిన భక్తులు గంటల తరబడి వేచి ఉండే అవసరం లేకుండా వారి ఇతరత్రా పనులు చూసుకుని దర్శనానికి వెళ్లే సమయంలోపుగా ఏ సమయంలోనైనా టికెట్లు పొందే అవకాశాన్ని కల్పిస్తారు. ఇందుకోసం ఉదయాన్నే క్యూలైన్లో వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ అనే పద్ధతిలో 800 మంది భక్తులకు టోకెన్ తరహాలో డిజిటల్ కంకణాన్ని చేతికి కడతారు. అందులో సీరియల్ నెంబర్ తో పాటు భక్తుల వివరాలు కూడా సిస్టంలో నమోదు చేసిన అనంతరం పంపిణీ చేస్తారు. మరో వారం రోజులు లోపుగా ఈ తాజా నిర్ణయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులతో అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ వెంకయ్య చౌదరి ఏర్పాట్లపై సమీక్షిస్తున్నారు.ప్రస్తుతం శ్రీవాణి టికెట్లను పొందేందుకు తిరుమలలోని హెచ్ వి డి సి ప్రాంతంలో ప్రత్యేకంగా ఆధునికరించిన కార్యాలయాన్ని కూడా కొద్ది రోజుల క్రితమే ప్రారంభించారు. ఇక్కడ శ్రీవాణి టికెట్లను తీసుకున్న రోజు కాకుండా మరుసటి రోజున శ్రీవారి దర్శనాన్ని కల్పించే పద్ధతికి స్వస్తి పలికి ఏ రోజు కా రోజు ఉదయం టికెట్లు తీసుకుంటే సాయంత్రం నాలుగు గంటలకు శ్రీవారి దర్శనానికి అనుమతించే విధంగా ఇటీవలే మార్పులు తీసుకొచ్చారు.అయినప్పటికీ రోజు రోజుకి శ్రీవాణి టికెట్లకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ టికెట్లను పొందేందుకు ఉదయం 6 గంటల నుండి భక్తులు క్యూ కడుతున్నారు. అయితే టీటీడీ మాత్రం ఉదయం 10 గంటలకు టికెట్ల పంపిణీ ప్రారంభిస్తోంది. నాలుగు లైన్లతో కూడిన టికెట్ల కౌంటర్లను శ్రీవాణి టికెట్లు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అయినప్పటికీ భక్తుల తాకిడి అధికం కావడం చివరకు ఎనిమిది వందల టికెట్లు కేటాయింపు పూర్తయి మిగిలిన వారికి మొండి చేయి చూపాల్సి రావడం పై టీటీడీ అధికారులకు ఒక విధంగా ఒత్తిడి ఏర్పడుతోంది. ఒత్తిడి మాట ఎలా ఉన్నా భక్తులకు గంటలు గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా శ్రీవాణి టిక్కెట్ల కేటాయింపుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి పది నిమిషాల్లో టికెట్లు పొంది సౌకర్యంగా దేవుడు దర్శనానికి వెళ్లే విధంగా అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ఏర్పాట్లు చేపట్టారు.

# ఇండియా, అమెరికా పచ్చళ్ల వ్యాపారం రూ. 20 వేల కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 9, భారతదేశం సుగంధ ద్రవ్యాలకు పుట్టినిల్లు. భారత్ ప్రపంచంలో అతిపెద్ద సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిదారుగా మాత్రమే కాకుండా, అతిపెద్ద ఎగుమతిదారుగా కూడా నిలుస్తోంది. భారతదేశం ప్రతియేటా సుమారు రూ. 20,000 కోట్ల విలువైన పచ్చళ్ళు, పాపడ్‌లు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలను విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ముఖ్యంగా కెనడా, యుకె, అమెరికాలో ఈ ఉత్పత్తులకు భారీగా డిమాండ్ ఉంది. 2023-24లో రూ. 36,958.80 కోట్ల విలువైన స్పైసెస్ ను ఎగుమతి చేయగా.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరునెలల్లోనే భారత్ రూ. 29,016 కోట్ల (జూవి 3.36 బిలియన్) విలువైన సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేసి రికార్డ్ నెలకొల్పింది. 2027 నాటికి 10 బిలియన్ డాలర్ల ఎగుమతిని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది.వీటిలో ఒక్క అమెరికానే రూ. 5,136 కోట్ల (జూవి 594.82 మిలియన్) విలువైన స్పైసెస్ ను దిగుమతి చేసుకోగా.. రూ. 2,766 కోట్ల (జూవి 320.36 మిలియన్) విలువైన సుగంధ ద్రవ్యాలను యూకే దిగుమతి చేసుకుంది. అమెరికాలో వీటి డిమాండ్ ప్రతియేటా 10% పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. అమెరికా, కెనడా, యుకెలతో సహా అన్ని యూరప్ దేశాల్లో భారతీయ పచ్చళ్లకు, పాపడ్‌లకు డిమాండ్ ఎక్కువే. అక్కడి మార్ట్‌ల్లో ఇవి హాట్ కేకుల్లా అమ్ముడవుతాయి. చాలాసార్లు ఔట్ ఆఫ్ స్టాక్ బోర్డులు కూడా దర్శనం ఇస్తాయి. అయితే ఇందుకు గల ప్రధాన కారణం భారత్ నుంచి విదేశాలకు పెరుగుతున్న భారీ వలసలు అంటున్నారు నిపుణులు. అలాగే విదేశీయుల్లో భారతీయ రుచుల పట్ల ఆసక్తి, ఆరోగ్యకరమైన సేంద్రీయ ఆహార ఉత్పత్తుల పట్ల పెరుగుతున్న ఆదరణ కూడా కారణమే అంటున్నారు.ఉదాహరణకు కెనడాలో భారతీయ రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలో మామిడి, నిమ్మ వంటి పచ్చళ్ళు, భారత్ నుంచి ఎగుమతయ్యే బియ్యం, పాపడ్‌లకు గిరాకీ ఎక్కువగా ఉంది. అలాగే యుకెలో కూడా పచ్చళ్ళు, పాపడ్‌లు బ్రిటిష్-ఇండియన్ వంటకాలలో ప్రధాన భాగంగా మారాయి. భారత్ తన నిర్దిష్ట లక్ష్యాన్ని చేరాలంటే ఈ రంగంలో ఎదురయ్యే సవాళ్లు, అంతర్జాతీయ ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఎగుమతులు ఉండటం, మార్కెట్ అడ్డంకులను అధిగమించాల్సిన అవసరం ఇంకా ఉన్నట్టు తెలుస్తోంది.

# మోడీ రాజీపడ్డారా...

మోడీ దౌత్య నీతిపై ప్రతిపక్షాల అవహేళనలు చేస్తున్నారు. ట్రంప్ ను వాటేసుకున్నాడు.. కౌగిలించుకున్నాడు. ఇండియాకు తీసుకొచ్చి సన్మానం చేశాడు. బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకున్నాడు. మరి ఇవన్నీ ట్రంప్ విషయంలో చేస్తే.. మోడీకి ట్రంప్ నుంచి మంచి శాస్తి జరిగిందని ప్రతిపక్ష నేతల చేస్తున్నారు. వాళ్లు చెప్పిన వరకూ నిజం. ఇది నిజమే..కానీ ట్రంప్ తోనే కాదు.. అమెరికాలోని అన్ని పార్టీల నేతలతోనూ మోడీ ఇలానే ప్రవర్తిస్తారు. బ్రిటన్ ప్రధానితోనూ, కెనడా ప్రధాని, ఆస్ట్రేలియా ప్రధానితోనూ అంతే స్నేహంగా మోడీ మెలుగుతారు.ఒబామాతో, బైడెన్ తోనూ మోడీ స్నేహం ఒకేలా ఉంటుంది. మోడీ దౌత్యనీతిలో ప్రధాన అంశం 'వ్యక్తిగత సంబంధాలు'.. ఇది కొన్ని సార్లు ఉపయోగపడుతాయి.. మరికొన్ని సార్లు ఉపయోగపడవు. ఖతార్ లో భారతీయులకు ఉరిశిక్ష పడితే ఆ దేశాన్ని ఒప్పించి విముక్తి చేసిన ఘనత మోడీ. ఉక్రెయిన్ తో రష్యా యుద్ధంలో ఒకరోజు యుద్ధం ఆపించి భారతీయులను ఆ దేశం నుంచి తీసుకొచ్చిన ఘనత మోడీది. మోడీ వ్యక్తిగత సంబంధాలు ఉపయోగపడ్డాయి. పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి ఆయన ఇంటికి పిలవకుండానే వెళ్లాడు. పాక్ దాడి చేస్తే యుద్ధం చేస్తున్నారు. కఠినంగా వ్యవహరిస్తున్నారు. జీ జిన్ పింగ్ భారత్ వచ్చారు. చైనాకు మోడీ వెళ్లారు. కానీ చైనా సైనికులు మనపై దాడి చేస్తే మోడీ రాజీపడలేదు. ట్రంప్ మోడీకి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. రైతులకే భారత్ తొలి ప్రాధాన్యం ఇస్తుంది. మత్స్యకారులు, పశువు పోషకులు విషయంలో కూడా మేము రాజీపడం. దీనికి నేను వ్యక్తిగతంగా మూల్యం చెల్లించాల్సి రావచ్చు. దానికి సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యలు చేశారు.భారత్ పై కొద్ది రోజులుగా డోనాల్డ్ ట్రంప్ విషం కక్కుతూనే ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా 50% సుంకం విధించేశాడు. ప్రధానంగా రష్యాతో చమురు కొనుగోలుతో పాటు యూఎస్ నుంచి డైరీ ప్రోడక్టు దిగుమతికి నో చెప్పడమే కూడా కారణమని తెలుస్తోంది. 8 కోట్ల మందికి పైగా రైతులు భారత్‌తో పాల ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నారు. ఈ నేపథ్యంలో యుఎస్ నుంచి కూడా ఉత్పత్తులను మనం దిగుమతులు చేసుకుంటే భారత రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒకవేళ యుఎస్ ప్రొడక్ట్స్ వస్తే ఏటా సుమారు లక్షల కోట్ల రూపాయలు దేశ ఆదాయాన్ని కూడా కోల్పోతామని అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే భారత్ నో చెప్పగా ట్రేడ్ డీల్ ఆగిపోయినట్లు కూడా సమాచారం.మెరికా నుంచి ఈ పాల ఉత్పత్తులను దిగుమతులు చేసుకోవడం కూడా మతపరంగా ఒక సున్నితమైన అంశం. మన దేశంలో ఆవుకు గడ్డి ఆహారంగా పెడతారు. కానీ అమెరికా ఆవులకు మాంసం ,మాంస ఉత్పత్తులను ఆహారంగా వేస్తారు. ఇలా చేయడం వల్ల మతపరంగా సున్నితమైన అంశం. ఎన్నో డిమాండ్ల నేపథ్యంలో భారతీ దీన్ని వ్యతిరేకించింది. ఇది స్థానిక రైతులకు కూడా జీవనోపాధి ప్రమాదంలో పడేస్తుంది. ఇప్పటికే రైతులు ఆదాయాలు తక్కువ. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సమ్మాన్ నిధి యోజన ద్వారా ప్రతి ఏటా ఆరువేల రూపాయలు కూడా రైతుల కోసం డైరెక్ట్ బెనిఫిట్రస్ జమ చేస్తున్నారు. అంతేకాదు ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన ద్వారా కూడా నీటిపారుదల సమస్యను పరిష్కరించింది. చిన్న రైతుల వ్యవస్థీకృత శక్తి పెరిగింది. ప్రాసెసింగ్ యూనిట్ లో నిల్వాల కూడా వేగవంతం చేసింది.ఎంఎస్ స్వామినాథన్ వార్షికోత్సవాలు ఢిల్లీలో జరుగుతున్నాయి. భారతరత్న, ఫాదర్ ఆఫ్ గ్రీన్ రివల్యూషన్ ఎంఎస్ స్వామినాథన్ మూడు పదుల వయసులోనే దేశ భవితవ్యాన్నే మార్చారు. కరువు భారీ నుంచి రక్షించారు. యూఎస్, మెక్సికో, జపాన్ శాస్త్రవేత్తలతో కలిసి వరి, గోధుమ వంగడాలపై పరిశోధనలు చేసి ఎంతో గాను ఉపయోగపడ్డారు. భారత్ వెనక్కి తిరిగి చూడలేని స్థితిలో ఇప్పుడు ఉందంటే అయిన పాత్ర కీలకం. భారత్ ఇప్పుడు ఆహార ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది.అమెరికాతో వివాదం నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోడీ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. 23వ రష్యా - భారత్ వార్షిక సదస్సుకు రావాలని పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధంపై తాజా పరిణామాలను మోడీకి పుతిన్ వివరించారు. వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు మోడీ సూచించారు. భారత్ శాంతివైపు ఉందన్న స్థిర వైఖరిని ఈ సందర్భంగా మోడీ పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే.. భారత్‌పై అమెరికా విధించిన టారిఫ్‌లకు ప్రతిస్పందనగా కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేయాలని నిర్ణయించారు. అంతేకాదు.. ఇప్పటికే ఫిక్స్ అయినా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికా పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు. తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఇండియాకు ఆహ్వానించారు. దీనిపై ట్రంప్ ఎలా స్పందిస్తారో అని ఆసక్తి నెలకొంది.దేశ ప్రజలను ఎక్కడ తాకట్టు పెట్టడం లేదు.

# భారత స్వయంసమృద్ధిలో యోగా కీలక పాత్ర

ముంబై, ఆగస్టు 9, స్వామి రాందేవ్ దార్శనికత లక్షలాది మందికి యోగాను అందించింది. రైతులకు సాధికారత కల్పించింది. ఆయుర్వేదాన్ని ప్రోత్సహించింది. స్వావలంబనను పెంచింది. భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, సాంస్కృతికంగా గొప్ప , ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశంగా తీర్చిదిద్దింది. బాబా రామ్‌దేవ్ ప్రతి ఇంటికి యోగాను తీసుకువచ్చారని, కంపెనీ ద్వారా రైతులకు సాధికారత కల్పించారని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించారని పతంజలి ఆయుర్వేదం పేర్కొంది. భారతదేశాన్ని సాంస్కృతికంగా సంపన్నం చేయడంలో ఆయన సహకారం గణనీయంగా ఉందియోగా గురువుగా ప్రసిద్ధి చెందిన స్వామి రామ్‌దేవ్ భారతదేశాన్ని ఆరోగ్యంగా, స్వావలంబనగా మార్చడానికి ఒక ప్రత్యేకమైన దార్శనికతను అందించారని పతంజలి సంస్థ తెలిపింది. బాబా రామ్‌దేవ్ నాయకత్వంలో, పతంజలి ఆయుర్వేదం యోగా, ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడమే కాకుండా భారతదేశ ప్రాచీన సంప్రదాయాలను ఆధునిక అవసరాలతో అనుసంధానించింది. వాటికి కొత్త దిశను ఇచ్చిందని పతంజలి తెలిపిది. ఆరోగ్యకరమైన శరీరం, స్వావలంబన ఆర్థిక వ్యవస్థ ఏ దేశ పురోగతికైనా పునాది అని స్వామి రామ్‌దేవ్ విశ్వసిస్తున్నారు."స్వామి రాందేవ్ , ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో, దేశం ఆరోగ్యం, స్వావలంబనలో ఒక విప్లవాన్ని చూస్తోంది" అని పతంజలి ఆయుర్వేద పేర్కొంది. ఈ సంస్థ యోగాను ప్రతి ఇంటికి తీసుకెళ్లింది, లక్షలాది మంది క్రమం తప్పకుండా సాధన చేయడం ద్వారా వారి శారీరక , మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేలా చేసింది. ఒత్తిడి, మధుమేహం , గుండె జబ్బులు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడే కపాల్‌భతి , అనులోమ-విలోమ వంటి ప్రాణాయామం, ఆసనాలను స్వామి రాందేవ్ ప్రాచుర్యంలోకి తెచ్చారు. అదనంగా, మూలికా మందులు, సౌందర్య సాధనాలు ,ఆహార పదార్థాలతో సహా పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు ప్రజలకు సహజ , శీయ ప్రత్యామ్నాయాలను అందిస్తున్నాయి."""స్వామి రామ్‌దేవ్ స్వప్నం కేవలం ఆరోగ్యానికే పరిమితం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి పతంజలి 'ఫామ్ టు ఫార్మసీ' నమూనాను స్వీకరించింది. దీని కింద ఔషధ మూలికలను రైతుల నుండి నేరుగా సేకరిస్తారు. ఇది రైతుల ఆదాయాలను పెంచడమే కాకుండా సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించింది. పతంజలి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకుకూడా మద్దతు ఇచ్చింది, చిన్న వ్యాపారాలు పెద్ద మార్కెట్లను పొందే అవకాశాన్ని కల్పించింది."స్వామి రామ్‌దేవ్ దార్శనికత భారతదేశాన్ని ఆయుర్వేదంలో ప్రపంచ నాయకుడిగా మార్చడం కూడా. పతంజలి తన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో అందుబాటులో ఉంచడానికి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆచార్య బాలకృష్ణ 330 కి పైగా పరిశోధనా పత్రాలు, 200 కి పైగా పుస్తకాలు ఆయుర్వేదానికి శాస్త్రీయ పునాదిని అందించాయి" అని పతంజలి ప్రకటించింది. "స్వామి రామ్‌దేవ్ సామాజిక వ్యవస్థాపకత , గ్రామీణాభివృద్ధి చొరవలు ఆయనను లక్షలాది మందికి ప్రియమైన వ్యక్తిగా చేశాయి. భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, స్వావలంబన , సాంస్కృతికంగా సంపన్న దేశంగా మార్చడంలో స్వామి రామ్‌దేవ్ సహకారం గణనీయమైనది. ఆయన ప్రయత్నాలు ప్రజల జీవితాలను మెరుగుపరచడమే కాకుండా స్వదేశీ ఉత్పత్తులు , సహజ నివారణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశం ప్రపంచ గుర్తింపును కూడా బలోపేతం చేశాయి" అని పతంజలి పేర్కొంది.

# బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ సర్కార్ ఏం చేయబోతుంది..?

హైదరాబాద్, ఆగస్టు 9, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. అధికార పార్టీనే కాదు బీఆర్ఎస్, బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలు, కుల సంఘాలు కూడా ఈ అంశంపై తీవ్రంగా స్పందిస్తున్నాయి. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసే దిశగా అడుగులు వేశామని కాంగ్రెస్ చెబుతుండగా?. బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఆరోపిస్తున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై క్లారిటీ లేకపోవటంతో? స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కూడా ముందుకు సాగటం లేదు. చాలా రోజులుగా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. మరోవైపు సర్కార్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఈసీ నోటిఫికేషన్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. కానీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుండటతో ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగటం లేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో బిల్లును పాస్ చేసింది. ఈ బిల్లును కేంద్రానికి పంపింది. కానీ ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర పడలేదు. ఇదే విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తాజాగానే ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేపట్టింది. సీఎం రేవంత్ తో పాటు కేబినెట్ లోని మంత్రులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. ఇందుకు పలు రాజకీయపక్షాలు కూడా సంఘీభావం కూడా ప్రకటించాయి.రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లుకు ఆమోదముద్ర రాకపోవటంతో? బీసీ రిజర్వేషన్లపై ఏం చేయాలనే దానిపై సర్కార్ మల్లగుల్లాలను పడుతోంది. ప్రత్యామ్నాయాలపై ఫోకస్ చేస్తోంది. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు మాసం ముగిసే లోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో ముందున్న అన్ని మార్గాలను పరిశీలిస్తోంది. కోర్టు విధించిన గడువు దగ్గరపడటంతో? ఎన్నికల వేళ్లే విషయంపై ఆలోచన చేస్తోంది.జీఓ ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తే ఎలా ఉంటుందనే దానిపై ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలుస్తోంది. ఇలా చేస్తే ఎవరైనా కోర్టుకు వెళ్తే ప్రక్రియకు బ్రేకులు పడే అవకాశం ఉంటుంది. ఇలా కాకుండా? పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని చూస్తోంది. ఇది కాకుండా?. ఎన్నికలను కొంత కాలం పాటు వాయిదా వేయవచ్చు. ఇలా చేస్తే స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. పైగా రిజర్వేషన్ల అమలు విషయంలో ఎలాంటి ప్రయోజనమూ ఉండదు.మొత్తంగా చూస్తే ఏ క్షణమైనా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సర్కార్ నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అయితే ఇందులో రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తారా..? లేదా..? అనేది తేలాల్సి ఉంది..!

# తులసి మొక్కకు రాఖీ కట్టి పర్యావరణ ప్రేమ చాటిన చిన్నారి గానవి

హైదరాబాద్, అత్తాపూర్: రక్షాబంధన్ పండుగను ప్రత్యేకంగా మార్చుతూ, అత్తాపూర్‌లో నివసించే చిన్నారి గానవి తన పర్యావరణ ప్రేమను చూపించింది. అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగను ఈసారి ఆమె భిన్నంగా జరుపుకుంది.ప్రకృతే మనకు నిజమైన రక్షకుడిగా భావించిన గానవి, తులసి మొక్కకు రాఖీ కట్టి, "పర్యావరణం మనను రక్షిస్తుంది, మనం కూడా పర్యావరణాన్ని రక్షించుకోవాలి" అనే సందేశాన్ని అందించింది. చిన్నారి తల్లిదండ్రులు రాజేష్, జ్యోతి తెలిపారు: "మా కూతురు చిన్న వయసులోనే ప్రకృతి ప్రాధాన్యతను అర్థం చేసుకుంది. తులసి మొక్కకు రాఖీ కట్టి పర్యావరణ సంరక్షణపై అవగాహన కలిగించాలని అనుకుంది" అని గర్వంగా చెప్పారు. ఈ వినూత్న ఆలోచనతో గానవి, రక్షాబంధన్ పండుగను కేవలం మానవ బంధాలకు మాత్రమే కాకుండా, ప్రకృతితోనూ బంధం కట్టే పండుగగా మార్చింది.

# కాళేశ్వరం బాధ్యత నిర్మాణ సంస్థదే

హైదరాబాద్, ఆగస్టు 9, తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా భావించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీవ్రమైన లోపాలు, నిర్లక్ష్యం, ఆర్థిక అక్రమాలు చోటు చేసుకున్నట్లు జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్ తేల్చింది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బారేజీల నిర్మాణంలో జరిగిన ప్లానింగ్, డిజైన్, నిర్మాణ సంబంధిత తప్పిదాలపై సుమారు 15 నెలల పాటు జరిపిన విచారణ అనంతరం ఆయన నివేదికను ఇటీవల సమర్పించారు. ఈ నివేదిక ప్రకారం.. పనులపై ఎలాంటి బలమైన పర్యవేక్షణ లేకపోవడం, నాణ్యత నియంత్రణలో విఫలమయినట్లు.. నిర్మాణ సమయంలో అవకతవకలకు తావిచ్చే విధంగా నిర్వహణ సాగినట్లు తేలింది.ఘోష్ కమిషన్ ప్రధానంగా ఎల్‌అండ్‌టీ సంస్థపై తీవ్ర విమర్శలు చేసింది. మేడిగడ్డ బారేజ్‌లో 7వ బ్లాక్ పూర్తిగా దెబ్బతినడంతో, ఆ బ్లాక్ మరమ్మత్తు బాధ్యతను ఎల్‌అండ్‌టీనే భరిస్తుందని స్పష్టం చేసింది. తమ ఖర్చుతోనే దాన్ని పునరుద్ధరించాలని, అలాగే ఎల్‌అండ్‌టీకి ఎలాంటి పూర్తి ధృవపత్రాలు ఇవ్వకూడదని నివేదిక పేర్కొంది. ఇదే విధంగా అన్నారం, సుందిల్ల బారేజీలకు బాధ్యత వహించిన సంస్థలు కూడా డిఫెక్ట్ లైయబిలిటీ పీరియడ్‌లో తలెత్తిన లోపాలను తమ ఖర్చుతో పరిష్కరించాలని సూచించింది.కమిషన్ తన నివేదికలో వివిధ స్థాయిల్లో తలెత్తిన లోపాలను వెలుగులోకి తీసుకొచ్చారు. నిర్మాణాల్లో మౌలిక లోపాలు(బ్యారెజ్ పొడవు.. నది వెడల్పు విషయంలో) స్పష్టంగా ఉన్నాయని, ఇవి సాంకేతిక ప్రమాణాలను, నిబంధనలను ఖచ్చితంగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా బ్యారేజీలు పెర్మియబుల్ ఫౌండేషన్ మీద డిజైన్ చేశారని, వాటిని స్టోరేజ్ స్ట్రక్చర్‌గా వాడారని కమిషన్ పేర్కొంది. మోడల్ స్టడీలు లేకుండానే డిజైన్‌లను ఆమోదించారని, పనులపై టెక్నికల్ రివ్యూ చేపట్టలేదని తీవ్రంగా ఆక్షేపించారు.ప్రాజెక్టులో నాణ్యత నియంత్రణ పూర్తిగా అదుపుతప్పిన స్థాయిలో ఉందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సెకంట్ పైల్స్ వంటి కీలక నిర్మాణ భాగాల్లో నాణ్యతా ప్రమాణాలు అనుసరించలేదని స్పష్టం చేశారు. పనుల అనంతరం ఎలాంటి నిర్వహణ జరగకపోవడం, ప్రీ–పోస్ట్ మాన్సూన్ తనిఖీలను పూర్తిగా విస్మరించడం, నిర్వహణ రిపోర్టులు లేకపోవడం? ఇవన్నీ ప్రొటోకాల్‌ను ధిక్కరించడమే అని కమిషన్ అభిప్రాయపడింది.ప్రాజెక్ట్ వ్యయం కూడా అంచనాలను మించి మూడు రెట్లు పెరిగింది. ప్రారంభంలో రూ. 38,500 కోట్లతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్.. చివరకు రూ. 1,10,248.48 కోట్ల ఖర్చుతో ముగిసింది. ఇది 186 శాతం అధిక వ్యయంగా నమోదైంది. ప్లానింగ్ దశలో నుంచి ఆర్థిక నియంత్రణ పాటిస్తే.. పరిస్థితి ఇంత ఇబ్బందికరంగా మారేది కాదని ఘోష్ తెలిపారు. పలు పనులు పూర్తి కాకముందే ఆయా కంపెనీలకు పూర్తయినట్టు ధృవీకరణ పత్రాలు ఇచ్చారని, ఇది సిస్టమటిక్ ఫెయిల్యూర్‌గా రిపోర్ట్ ఇచ్చారు.ఇతర అంశాల్లో, ప్రాజెక్ట్‌కు సంబంధించి ఉన్న సీనియర్ ఇంజినీర్లు సీ మురళీధర్, బీ హరిరామ్, ఏ నరేందర్ రెడ్డి, టి శ్రీనివాస్, ఓంకార్ సింగ్‌లు కమిషన్ ముందు తప్పుల సమాచారం ఇచ్చినట్టు తేలింది. కొంతమంది నిజాలను దాచారని, కొంతమంది తప్పుడు వివరాలతో కమిషన్‌ను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించారని నివేదికలో పేర్కొనడం గమనార్హం.

# కవిత దారెటు



హైదరాబాద్, ఆగస్టు 9, బీఆర్ఎస్ పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ లీక్ వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. కేసీఆర్ చుట్టు దెయ్యాలు ఉన్నాయంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు? హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. లేఖను లీక్ చేసిన వారి పేర్లను బయటిపెట్టాలని? పార్టీని ప్రక్షాళన చేయాలంటూ కూడా కామెంట్స్ చేస్తున్నారు. ఇదే సమయంలో పార్టీకి దూరంగా ఉంటున్న కవిత?. జాగృతి సంస్థ పేరుతో యాక్టివ్ గా కార్యక్రమాలు చేపడుతున్నారువరంగల్ సభ తర్వాత కవిత? పార్టీ అధినేత కేసీఆర్ కు రహస్య లేఖ రాశారు. అయితే ఈ లేఖ బయటికొచ్చింది. ఈ విషయాన్ని కవిత తీవ్రంగా పరిగణించారు. పార్టీలోని కొంత మంది కోవర్టులు?లేఖను బయటపెట్టారని ఆరోపించారు. కేసీఆర్ దేవుడని.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. అప్పట్నుంచి ఆమె పార్టీ కార్యాలయానికి కాదు.. వ్యవహారాలకు కూడా దూరంగా ఉంటున్నారు.లేఖ లీక్ తర్వాత? పార్టీపై కూడా కవిత కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. అప్పటి నుంచి ఆ దెయ్యాలు ఎవరు అంటూ కవితను అడుగుతుండగా?. సమయం వచ్చినప్పుడు బయటపెడతానంటూ ఆమె దాటవేస్తూ వచ్చారు. కట్ చేస్తే?.ఆమె పూర్తిగా పార్టీకి దూరంగా ఉంటూ కార్యక్రమాలు చేస్తున్నారు. జిల్లాల వారీగా పర్యటిస్తున్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నేతలు ఎక్కడ కూడా పాల్గొనటం లేదు. కేవలం జాగృతి కార్యకర్తలు, అనుచరులు మాత్రమే ముందు వరుసలో ఉంటున్నా?.కవిత గత కొంతకాలంగా బీసీల అజెండాతోనే ముందుకెళ్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా జాగృతి కమిటీలను కూడా బలపేతం చేస్తున్నారు. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ ను కూడా స్వాగతించారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు కూడా తన దారికే వస్తారంటూ కామెంట్స్ చేశారు. తాజాగా ఇందిరాపార్క్ వద్ద దీక్షను కూడా చేపట్టారు. బీసీల రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు.ఇక ఇటీవలే పార్టీకి చెందిన సీనియర్ నేత జగదీశ్ రెడ్డిపై కూడా కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. లిల్లీపుట్ అంటూ ఎద్దేవా చేశారు. నల్గొండ జిల్లాలో పార్టీని నాశనం చేసిన వ్యక్తి అంటూ మాట్లాడారు. కేసీఆర్ లేకుంటే జగదీశ్ రెడ్డి ఎక్కడ ఉండే వారిని ప్రశ్నించారు.అంతేకాకుండా రంగారెడ్డి జిల్లాకు చెందిన మరో యువ నాయకుడిని ఉద్దేశిస్తూ కూడా కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ కూడా సీరియస్ గానే ఉంది. సీనియర్ నేత అయిన జగదీశ్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది.మొత్తంగా బీఆర్ఎస్ కు దూరంగా ఉంటున్న కవిత?. జాగృతి జెండాతోనే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికే హైదరాబాద్ లో ఆఫీస్ ప్రారంభించిన కవిత? రాబోయే రోజుల్లో సంస్థను మరింత బలోపేతం చేస్తారని తెలుస్తోంది. అయితే ఆమె కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో కూడా ఉన్నారన్న విశ్లేషణలు, అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే కవిత మాత్రమే? తాను బీఆర్ఎస్ కు నష్టం చేకూర్చే ప్రయత్నాలు చేయనంటూ కూడా చెబుతూ వస్తున్నారు.లేఖ లీక్ నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాలను బీఆర్ఎస్ అధినాయకత్వం అన్నింటిని సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కవితపై చర్యలు తీసుకునే విషయాన్ని కూడా పరిశీలించే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజంగానే అలా జరిగితే కవిత.. నెక్ట్స్ ఏం చేస్తారనేది టాక్ ఆఫ్ ది పాలిటిక్స్ గా మారింది..! ఇలా కాకుండా? కవిత యూటర్న్ తీసుకొని కేసీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తారా అన్న చర్చ కూడా ఓవైపు నుంచి వినిపిస్తోంది..!

# మేడారానికి రైలు దిశగా అడుగులు

వరంగల్, ఆగస్టు 9, మేడారానికి రైలు మార్గం వేయాలని.. అది కూడా మణుగూరు నుంచి వేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్రానికి రిక్వెస్ట్ చేశారు. 15 ఏళ్ల నుంచి ఈ ప్రతిపాదన ఉందని.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఈటెల కోరారు. ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. విజయవాడ, ఖమ్మం, కొత్తగూడం నుంచి వచ్చే వారికి ప్రయాణ సమయం, ఖర్చులు తగ్గే అవకాశం ఉందంటున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచింది. రెండేళ్లకు ఒకసారి జరిగే వన దేవతల జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పక్క రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. సుమారు కోటికి మందికి పైగా భక్తులు.. తల్లులను దర్శించుకుని.. మొక్కులు చెల్లించుకుంటారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ వేడుక కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కూడా కేటాయిస్తుంది. ఈక్రమంలో తాజాగా పార్లమెంటు సమావేశంలో మేడారం జాతర గురించి కీలక అంశం చర్చకు వచ్చింది. మేడారానికి రైలు మార్గం మరోసారి తెర మీదకు వచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.. మేడారానికి రైలు మార్గం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఈ ప్రతిపాదన ఇప్పటిది కాదు.. గత 15 ఏళ్ల నుంచి సాగుతుంది. భద్రాద్రి జిల్లా మణుగూరు నుంచి తాడ్వాయి(మేడారం) మీదుగా రాఘవపురం వరకు కొత్త రైల్వే లైను వేయాలని ఈటల రాజేందర్ కోరారు. బుధవారం నాడు పార్లమెంట్‌లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ఆయన ప్రస్తావించారు. అలానే మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.మేడారానికి రైల్వే లైను ప్రతిపాదన గత 15 ఏళ్లుగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం గనుక దీనికి అనుమతిస్తే.. వరంగల్‌లో ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అభివృద్ధితో పాటుగా సింగరేణి నుంచి బొగ్గు, ఇతర అటవీ ఉత్పత్తులను రవాణా చేయడం సులభం అవుతుంది. దీనితో పాటుగా వరంగల్, కాజీపేట రైలు మార్గాలు సైతం మణుగూరుకు కలిసే అవకాశం ఉంది. పైగా ఈ రైల్వే లైను ప్రతిపాదన ఆమోదం పొందితే మణుగూరు నుంచి తాడ్వాయి వరకు ఇకో టూరిజం అభివృద్ధికి బాటలు పరిచినట్లు అవుతుంది.ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. ఇతర రాష్ట్రాల నుంచి మేడారం జాతరకు వచ్చే భక్తులకు సమయం, ఖర్చులు తగ్గుతాయి. ఖమ్మం, కొత్తగూడెం, విజయవాడ నుంచి జాతరకు వచ్చే భక్తులు వరంగల్ నుంచి కాకుండా.. డైరెక్ట్‌గా మణగూరు నుంచి మేడారం వేళ్లే అవకాశం లభిస్తుంది. ఈ రైల్వే లైను కోసం కేంద్రం సర్వే జరపగా.. మూడు మార్గాలను ప్రతిపాదించారు. దీనిలో ఏదో ఒకదానికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు. ఈ రైల్వే లైన్‌కున్న ప్రధాన అడ్డంకి ఏదంటే.. అటవీ శాఖ నుంచి భూములు సేకరించడమే అంటున్నారు అధికారులు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆధార్ ఆధారిత చెల్లింపులు

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇకపై ఆధార్ ఆధారిత చెల్లింపులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బ్యాంకు ఖాతాలు, ఐఎఫ్ ఎస్ సి, నంబర్లలో తప్పుల వల్ల చాలామంది ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా 9,100 ఆధార్ ఆధారిత చెల్లింపులు చేపట్టగా మెరుగైన ఫలితాలు కనిపించాయి. దీంతో ఇదే విధానంలో చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఖైరతాబాద్ గణనాథుడికి విశ్వశాంతి

హైదరాబాద్, ఆగస్టు 9, భాగ్యనగరంలో ఏటా అంగరంగ వైభవంగా జరిగే గణేష్ ఉత్సవాలకు కేంద్ర బిందువైన ఖైరతాబాద్ గణపతి మరోసారి భక్తులను దీవించడానికి సిద్ధమవుతున్నాడు. ఈఏడాది ఇక్కడ 71వ సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని 69 అడుగుల భారీ విగ్రహం దర్శనం ఇవ్వనున్నారు.ఈ ఏడాది విగ్రహానికి 'విశ్వశాంతి' అని పేరు పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా శాంతిని పెంపొందించాలనే ఉన్నత లక్ష్యంతో ఈ విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. విగ్రహం తయారీ పనులు జూన్ 6న సర్వ ఏకాదశి సందర్భంగా మొదలయ్యాయి. ఆగస్టు 25 నాటికి పనులు పూర్తవుతాయని కమిటీ అంచనా వేస్తోంది. ఇప్పటివరకు 50%కి పైగా పనులు పూర్తయ్యాయని హైదరాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్ రాజ్ తెలిపారు.ఈసారి ఖైరతాబాద్ గణపతి విగ్రహం పూర్తిగా మట్టితో తయారవుతోంది. గత కొన్ని సంవత్సరాల మాదిరిగానే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (ఖూఖ)ను పూర్తిగా పక్కన పెట్టారు. గుజరాత్ నుంచి తెప్పించిన మట్టి, జనపనార పొడి, గడ్డి, ఇసుక వంటి పర్యావరణహిత ముడిసరుకులను మాత్రమే ఉపయోగిస్తున్నారు. అలాగే, విగ్రహానికి రంగులద్దడానికి నీటిలో కరిగిపోయే ప్రత్యేక పెయింట్‌ను వాడుతున్నారు. దీనివల్ల నిమజ్జనం సమయంలో ఎలాంటి పర్యావరణ సమస్యలు తలెత్తవు.విగ్రహం తయారీ కోసం దాదాపు 200 మంది కళాకారుల బృందం నిరంతరం శ్రమిస్తోంది. ఇందులో చెన్నై నుంచి వచ్చిన 40 మంది శిల్పులు, ఒడిశా నుంచి వచ్చిన మట్టి కళాకారులు, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వెల్డింగ్ బృందం, ఆదిలాబాద్‌కు చెందిన కళాకారులు ఉన్నారు. ఒడిశాకు చెందిన మట్టి కళాకారుడు జోగారావు మాట్లాడుతూ, గత నాలుగేళ్లుగా ఖైరతాబాద్ గణపతి విగ్రహం తయారీలో తాను భాగస్వామిగా ఉన్నానని చెప్పారు.1954లో అప్పటి కార్పొరేటర్ దివంగత శంకరయ్య చేత మొదలైన ఈ ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు, ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది భక్తులను ఆకర్షిస్తాయి. ఈసారి కూడా శాంతి, సామరస్యం, భక్తిని పెంపొందించేలా ఉత్సవాలు నిర్వహించడానికి కమిటీ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది.

# ప్రమాదంలో సింగూరు రిజర్వాయర్

హైదరాబాద్, ఆగస్టు 9, హైదరాబాద్‌కు తాగునీరు అందించే సింగూరు రిజర్వాయర్ ప్రమాదంలో పడింది. డ్యామ్ పైభాగంలో రాతి కట్టడం దెబ్బతినడంతో వెంటనే మరమ్మతులు చేపట్టాలని డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ హెచ్చరించింది. మరమ్మతులు చేయకపోతే డ్యాం తెగిపోయే ప్రమాదం ఉందని, దిగువన ఉన్న బ్యారేజీలు కూడా దెబ్బతినే అవకాశం ఉందని కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పిట్టగోడకు చీలిక ఏర్పడిందని.. ఒకవైపు గోడ వంగిందని ప్యానెల్ వివరించింది. కట్ట పునాదిని వెంటనే గ్రౌటింగ్ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. ఆ వివరాలు.. రాజధాని హైదరాబాద్ నగరానికి తాగు నీరు.. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు తాగు, సాగు నీరు అందించే సింగూరు రిజర్వాయర్ ప్రమాదంలో పడింది. ఆనకట్టకు వెంటనే మరమ్మతులు చేయకపోతే ఏ క్షణమైనా డ్యాం తెగిపోయే ప్రమాదం ఉందని డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ హెచ్చరికలు జారీ చేసింది. డ్యామ్ పైభాగంలో రాతి కట్టడం దెబ్బతిన్నదని.. దీనికి వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ప్యానెల్ సూచించింది. పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.1976లో సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూరులో సింగూరు రిజర్వాయర్ నిర్మాణం ప్రారంభించారు. దీని సామర్థ్యం 29.91 టీఎంసీలు. 1989లో ఈ ఆనకట్ట నిర్మాణం పూర్తయింది. హైదరాబాద్ తాగునీటి కోసం దీని నుంచి 6.96 టీఎంసీలు కేటాయించారు. అలానే డ్యాం పరిసర ప్రాంతాల్లో సాగునీటి అవసరాలు తీర్చడానికి, మంజీరా నదిలో పూడికను తగ్గించడానికి ఈ ప్రాజెక్టును నిర్మించారు.డ్యామ్ రిహాబిలిటేషన్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు (డీఆర్ఐపీ) కింద సింగూరు ప్రాజెక్టు ఉంది. ఇదిలా ఉంటే చైర్మన్ అశోక్‌కుమార్ గంజు సారథ్యంలో ఆనకట్ట భద్రత సమీక్షా కమిటీ జూన్ 23న డ్యామ్‌ను పరిశీలించింది. ప్రాజెక్టు పరిస్థితిని వివరిస్తూ, వెంటనే చేపట్టాల్సిన మరమ్మతు పనులను తెలియజేస్తూ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది.వాస్తవానికి సింగూరు రిజర్వాయర్ డిజైన్ ప్రకారం దీనిలో 517.8 మీటర్ల వరకు నీటిని నిల్వ చేయాలి. కానీ మిషన్ భగీరథ అవసరాల కోసం 520.50 మీటర్ల వరకు నీరు నిల్వ చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు 2017 అక్టోబరు 30న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే అప్పటి నుంచి కూడా సింగూరు రిజర్వాయర్‌లో అనుమతించిన 520 మీటర్లకు మించి.. 522 మీటర్ల కన్నా ఎక్కువగానే నీటిని నిల్వ చేస్తున్నారని కమిటీ గుర్తించింది. దీనివల్లే జలాశయం దెబ్బతిన్నదని తేల్చింది. కట్ట దెబ్బతినడమే కాకుండా మరమ్మతులకు అవకాశం లేకుండా పోయిందని ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో వెల్లడించింది.దెబ్బతిన్న రాతి కట్టడాన్ని వెంటనే సరిచేయకపోతే ఆనకట్టుకు ఏ క్షణంలోనైనా గండి పడే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించింది. ఒకవేళ అలా జరిగితే, దిగువన ఉన్న మంజీరా బ్యారేజీ, నిజాంసాగర్‌తోపాటు చెక్‌డ్యామ్‌లు కూడా దెబ్బ తింటాయని పేర్కొంది. ఆనకట్టకు రక్షణగా ఉన్న పిట్టగోడకు నిలువునా చీలిక వచ్చిందని, ఒకవైపు గోడ వంగి ఉందని వివరించింది. కట్ట పునాదిని వెంటనే గ్రౌటింగ్ చేయాలని అభిప్రాయపడింది.ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి.. వర్షాకాలం అయిపోగానే మరమ్మతులు చేపట్టాలని కమిటీ సూచించింది. కట్ట మరమ్మతులకు అవసరమైన నిధులు డ్రిప్ నుంచి రాకపోవచ్చని, రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని తెలిపింది.

# హైదరాబాద్ నగరానికి ఏమైంది

హైదరాబాద్, ఆగస్టు 9, ఎంత మంది పాలకులు మారినా ఏమున్నది గర్వకారణం.. ఒక్క భారీ వర్షానికే హైదరాబాద్ మునుగుతున్నది నిజం అని హైదరాబాదీలంతా నెత్తినోరు కొట్టుకుంటున్న పరిస్థితి. విశ్వనగరం అంటూ నాలాలు మూసేసి.. చెరువులను కబ్జా చేసి.. ఎక్కడికక్కడ నీటి ప్రవాహాలకు అడ్డంగా నిర్మాణాలు ఇల్లు కట్టడంతో చిన్న వానకే హైదరాబాద్ మునుగుతోంది. భారీ వర్షాలకు ఇక హైదరాబాద్ అంతా జలమయం అవుతోంది.హైదరాబాద్ నగరాన్ని మరోసారి భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. నగరవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమవుతోంది. ముఖ్యంగా మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అధికారులు హై అలెర్ట్ జారీ చేశారు.వరుసగా కురుస్తున్న వర్షాలతో హిమాయత్‌సాగర్ జలాశయంలోకి భారీగా వరద నీరు చేరుతోంది. జలాశయం పూర్తిగా నిండటంతో అధికారులు గేట్లు ఎప్పుడైనా తీయొచ్చని హెచ్చరికలు జారీ చేశారు. దీనివల్ల మూసీ నదిలోకి నీటి ప్రవాహం మరింతగా పెరగనుంది. దీంతో మూసీ పరివాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశాలు ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మూసీ పరివాహక ప్రాంతమైన చంద్రాయణగుట్ట, ఎగ్జిబిషన్ గ్రౌండ్, అంబర్‌పేట, మలక్‌పేట, ముసరాంబాగ్, చాదర్ ఘాట్, కాచిగూడ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అత్యంత జాగ్రత్త వహించాలన్న విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి అత్యవసర సహాయం అవసరమైనా వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 040–21111111 ను సంప్రదించవచ్చని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. ఈ నంబరుకు ఫోన్ చేస్తే వరద ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకొని తక్షణ సహాయం అందిస్తాయి.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

ముంపు ప్రాంతాల్లో ఉండే వారు ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. విద్యుత్ సరఫరా పరికరాల నుండి దూరంగా ఉండాలి. ప్రభుత్వ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకూడదు. అవసరమైతే ఎలాంటి సంకోచం లేకుండా హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలిహైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మీ జాగ్రత్తే మీ రక్షణ. సహాయానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది.

# రేవంత్ కొత్త రాజకీయం...

హైదరాబాద్, ఆగస్టు 9,జల్సా సినిమాలో డైలాగ్ ఉంటుంది గుర్తుందా.. శత్రువును ఓడించడం అంటే చంపడం కాదు.. గెలవడం.. చాలామందికి ఇది అర్థం కాదు గాని.. దీనిని అర్థమయ్యేలా నిరూపించి చూపిస్తున్నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్. " కెసిఆర్ ను చర్లపల్లి జైలుకు పంపించడం ఎందుకు.. ఆయనకు ఫామ్ హౌస్ లో ఉండడమే పెద్ద శిక్ష. నన్ను ఓ చిన్న స్థాయి లీడర్ అని అనుకున్నాడు. తొక్కి తొక్కి అధపాతాళానికి పంపించానని అనుకున్నాడు. చివరికి నా చేతిలోనే ఆయన ఓడిపోయాడు. ఇంతకు మించిన శిక్ష ఇంకేం ఉంటుందని" రేవంత్ ఇటీవల వ్యాఖ్యానించడం విశేషం. తెలంగాణ ముఖ్యమంత్రి మాట్లాడిన మాటల ద్వారా కేసిఆర్ ను జైలుకు పంపించే ఉద్దేశం లేదని తెలుస్తోంది. అలాంటి ఉద్దేశం లేని పక్షంలో కమిషన్లను ఎందుకు ఏర్పాటు చేశారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.గొర్రెల పథకం, కాళేశ్వరం, గత ప్రభుత్వం చేపట్టిన వివిధ పనులపై రేవంత్ కమిషన్లను ఏర్పాటు చేశారు. విచారణ అధికారులు ఇప్పటికే కాళేశ్వరం, గొర్రెల కుంభకోణం లో తుది నివేదికలు ఇచ్చారు. ఇందులో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి ఓ ఎస్ డి గా పనిచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాళేశ్వరం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన మురళీధర్, హరి రామ్ నాయక్ ఏసీబీ అదుపులో ఉన్నారు.. ఇంకా ఈ కేసులో మరిన్ని తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని సాక్షాత్తు గులాబీ అధిపతి అన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇంత మందిని అరెస్టు చేస్తున్నప్పటికీ కెసిఆర్ జోలికి తెలంగాణ ముఖ్యమంత్రి వెళ్లకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. "ప్రత్యర్థి కుంగి కృశించి.. నన్ను వదిలేయ్.. ఈ ఓటమిని నేను తట్టుకోలేను. ఈ జాలిని నేను భరించలేను.. అనేతీరుగా కెసిఆర్ విషయంలో రేవంత్ వ్యవహరిస్తున్నారని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.రేవంత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు.. అంతకుముందు టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కెసిఆర్ టార్గెట్ చేసి వేధించారు. ఇబ్బంది పెట్టారు. పర్యాయాలు జైలుకు కూడా తరలించారు. చివరికి ఆయన కూతురు వివాహం ఉన్నప్పటికీ కేసీఆర్ వదిలిపెట్టలేదు. తనను అంతటి ఇబ్బందులకు గురిచేసిన సమయంలో రేవంత్ అనేక పర్యాయాలు కేసిఆర్ ను జైలుకు పంపిస్తానని హెచ్చరికలు జారీ చేశారు. గజ్వేల్ లో కూడా తొడగొట్టి ఇదే తీరుగా సవాల్ కూడా విసిరారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ వ్యవహార శైలి ఒక్కసారిగా మారిపోయింది. కెసిఆర్ విషయంలో రేవంత్ జాలి ప్రదర్శిస్తున్నారు. ఉదారతను చూపిస్తున్నారు. అదుపులోకి తీసుకునే అవకాశం వచ్చినప్పటికీ.. ఆ దిశగా అడుగులు వేయడం లేదు.రేవంత్ చేస్తున్న పని జాలి కాదని.. మానసికహింస అని తెలుస్తోంది. వాస్తవానికి కెసిఆర్ 2023 ఎన్నికల ఫలితాలను జీర్ణించుకోలేకపోయారు. తన రాజీనామా లేఖను గవర్నర్ కు ఇవ్వడానికి కూడా ఇష్టపడలేదు. రేవంత్ ముఖ్యమంత్రి కావడాన్ని కెసిఆర్ అసలు జీర్ణించుకోలేకపోయారు. అయినప్పటికీ రేవంత్ కెసిఆర్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఆయన క్షేమం కోరి పరామర్శించారు.. ప్రభుత్వపరంగా ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షించారు. రేవంత్ చేతిలో అధికారం ఉన్నప్పటికీ ప్రత్యర్థుల విషయంలో ఏమాత్రం దూకుడు కొనసాగించడం లేదు. ప్రతీకారం తీర్చుకోవడం లేదు.. కాకపోతే ప్రత్యర్థులను ఎలా హింసించాలో అలానే హింసిస్తున్నారు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారంగా అరెస్టు చేయడం లేదు. ఎందుకంటే అలా అరెస్టులు చేస్తే ప్రజల్లో సానుభూతి పెరుగుతుంది. అందువల్లే ప్రత్యర్థులపై మానసికంగా పగ తీర్చుకుంటున్నారు రేవంత్. రాజకీయాలలో సరికొత్త స్టైల్ అవలంబిస్తున్నారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క

### అన్న చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి రూపం రాఖీ పండుగ అన్న మంత్రి



హైదరాబాద్: రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం నాడు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క..రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి మంత్రుల నివాస సముదాయంలో ఆయనకు రాఖీ కట్టారు. ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకుని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీతక్క తనకు సొంత సోదరి లాగా అని మంత్రి తన ఆప్యాయతను వ్యక్తం చేశారు. అన్న చెల్లెళ్ల,అక్క తమ్ముళ్ళ అని అనుబంధాన్ని చాటే రాఖీ పండుగ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ కోలాహలం

### రాష్ట్ర నలుమూలల నుండి వచ్చి రాఖీ కట్టి తమ అభిమానాన్ని తెలియజేసిన పలువురు మహిళలు

### వారి ఆప్యాయతకు అమితానందం వ్యక్తం చేసిన మంత్రి

### మంత్రికి రాఖీ కట్టిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జాన్సీ రెడ్డి



హైదరాబాద్: రాఖీ పౌర్ణమి వేళ హైదరాబాద్ మినిసర్ క్వార్టర్స్ లోని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ సందడి నెలకొంది. ఉదయం నుండి రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన మహిళలతో మంత్రి అధికారిక నివాసం కోలాహలంగా మారింది. పలువురు మహిళలు రాఖీ కట్టి మంత్రి పట్ల తమ అభిమానాన్ని తెలియజేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి తనకు రాఖీ కట్టిన వారి ఆప్యాయతకు మంత్రి అమితానందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జాన్సీ రెడ్డి కూడా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం వనపర్తి సీఐ

### వాహనదారులు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలి

### హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన ట్రాఫిక్




వనపర్తి జిల్లా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడమే కాదు? ఆ నిబంధనలు పాటించే వారిని గౌరవిస్తామని వనపర్తి ట్రాఫిక్ పోలీసులు నిరూపించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వనపర్తి సీఐ కృష్ణయ్య అన్నారు.వనపర్తి ఆగస్టు-09: శనివారం రోజు రక్షాబంధన్ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ, కృష్ణయ్య వనపర్తి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వాహనదారులకు మహిళా కానిస్టేబుళ్లు మరియు ట్రాఫిక్ కానిస్టేబుళ్ళతో రాఖీలను కట్టీ పువ్వులను స్వీట్లు పంచుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చున్నారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సీఐ గారు అన్నారు. హెల్మెట్ ఉపయోగం గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ , మహిళ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత కార్మికురాలుని కులం పేరుతో దూషించి న సెక్యూరిటీ గార్డ్ పై చర్యలు తీసుకోవాలి: ప్రజా సంఘాలు

ఆత్మకూరు: ఆర్టీసీ డిపోలో స్వీపింగ్ అండ్ వాషింగ్ సెక్షన్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికురాలు దళిత లక్ష్మి ని కులం పేరుతో దూషించి దుర్భసలాడిన ఆర్టీసీ సెక్యూరిటీ గార్డ్ కరీమున్నీసాపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పి భాస్కర్ సీఐటీయూ పట్టణ కార్యదర్శి డి రామ్ నాయక్ ప్రజా సంఘాల నాయకులు స్వాములు సుధాకర్ నాగరత్నం డిమాండ్ చేశారు శుక్రవారం నాడు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దళిత కార్మికురాలు లక్ష్మి ఆర్టీసీ డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ డిపోలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కరిమునిసా దళిత కార్మికురాలు లక్ష్మి చేత ఉదయం పళ్ళు తోముకోవడానికి వేప పుల్లలు ఎప్పుడు పడితే అప్పుడు టీలు టిఫిన్లు తెప్పించుకుంటుందని వాటిని తేవడానికి డబ్బులు అడిగితే నీకు ఎన్నిసార్లు చెప్పాలి నన్ను డబ్బులు అడగవద్దని అంటుంది డబ్బులు ఇవ్వకపోతే నేను టి తీసుకురాను అన్నందుకు ఎక్కువ తక్కువ మాట్లాడితే చెప్పుతో కొడతా. మాట్లాడితే మాల మాదిగ బుద్ధి పోనిచ్చుకోవా అంటూ కులం పేరుతో దూషించి అవమానించడమే కాకుండా దురుసుగా ప్రవర్తించిందని తెలిపారు దళిత మహిళ లక్ష్మి పట్ల కులం పేరుతో దూషించి అనుచితంగా ప్రవర్తించిన ఆర్టీసీ సెక్యూరిటీ గార్డ్ కరిమునిస పై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి అయ్యా బలరాము నాగరత్నం తిక్క స్వామి దినేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీ హక్కుల హననం ఇంకెన్నాళ్లు?

కొండకోనల్లో గలగలాపారే సెలయేళ్ళ మధ్య, పచ్చని ప్రకృతివడిలో జీవించే ఆదివాసీల హక్కులు, సంస్కృతులు, భాషలు, జీవనశైలుల గురించి చైతన్యం కల్పించాలనే లక్ష్యంతో ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆదివాసీ దినం ముఖ్యఉద్దేశాన్ని మరచి మూడు దశాబ్దాలకు పైగా అయింది. పాలకులు దీన్ని ఒక జాతరలాగా లేదా ఒక పండుగగా దీన్ని మార్చేశారు. అభివృద్ధి పేరుతో జరుగుతోన్న విధ్వంసం వారి జీవితాల పాలిట శాపంగా మారింది. నేటికీ విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్యావకాశాలు గానీ, కనీస మౌలిక సదుపాయాలు గానీ వారికి అందుబాటులోకి రాలేదు. తమదైన ప్రత్యేక ఆచార వ్యవహారాలను, హక్కులను కోల్పోతున్నారు. తాము పోరాడి సాధించుకున్న హక్కులు క్రమంగా ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయి. అటవీ వనరులపై ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సంబంధించిన సమస్యలపై 1982 ఆగస్టు 9వ తేదీన జెనీవాలో 26 మందితో ఒక సమావేశాన్ని నిర్వహించారు. 140 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలోనే అంతర్జాతీయ ఆదివాసీ దినం తేదీని ఖరారు చేశారు. ఐక్యరాజ్యసమితి అంచనా (%ఖఅట్వస చీఞఅశీఅం ఖంంవంంఎవత్%) ప్రకారం నేటికి ఐదువేల ఆదివాసీ తెగలు, 6700 భాషలు మనుగడలో ఉన్నాయి. మన దేశంలో 467 ఆదివాసీ తెగలు ఉండగా, వాటిలో 92% ఈనాటికీ అడవిపైనే ఆధారపడి, అర్ధాకలితో జీవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 37 కోట్ల మంది ఆదివాసీలు వివిధ రకాల వివక్షలు ఎదుర్కొంటున్నారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతుల రక్షణ కోసం ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మానాలు, విధానాలు, అభివృద్ధి ఆశయాలు ఆచరణలో తుంగలో తొక్కేస్థితి. ఆదివాసీల అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితిలో సంతకం చేసిన భారతదేశంలో ఆదివాసీలపై అనుసరిస్తున్న అత్యంత అమానుష విధ్వంసకాండ ఫలితంగా నిలువనీడ కూడా లేని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం చేపడుతోన్న ఆదివాసీ వ్యతిరేక చర్యలు వారిని నిత్యనిర్వాసితులుగా తయారు చేసింది. ద్రౌపది ముర్ముకి రాష్ట్రపతి పదవి ఇచ్చినంత మాత్రానే మోడీ ప్రభుత్వం ఆదివాసీలకు ఎంతో చేసినట్లు ప్రచారం చేస్తోంది. కానీ కనీసం రాష్ట్రపతి స్వగ్రామంలో సైతం కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడాన్ని కప్పిపెడుతోంది కేంద్రంలోని ప్రభుత్వం. 805 ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని 1980లో వేసిన భూరియా కమిషన్ చేసిన సిఫార్సులను సైతం బుట్టదాఖలు చేశారు. ఐదవ షెడ్యూల్లో ఈ ఆదివాసీ గ్రామాలు లేకపోవడం వల్ల 1 ఆఫ్ 70 లాంటి చట్టాలు అమలు కావడం లేదు. ఆదివాసీ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, తమ సంస్కృతీ సాంప్రదాయాల పరిరక్షణ కోసం శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఆదివాసీలు అనేక హక్కులు సాధించుకోగలిగారు. ఆ ఉద్యమాల ఫలితంగా 1 ఆఫ్ 70 చట్టం, పెసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టాలు ఆదివాసీలు సాధించుకోగలిగారు.

కానీ ఆచరణలో అవి అమలు చేయడంలేదు. ఇక అడవులనూ, వనరులనూ, ఖనిజాలనూ కార్పొరేట్లకు ధారాదత్తం చేసే ప్రయత్నంలో మోడీ ప్రభుత్వం చేస్తోంది. అదానీకి, అంబానీకి, మిట్టల్‌కు అటవీ సంపద కట్టబెడుతోంది మోడీ ప్రభుత్వం. అంతకంటే ఘోరంగా 2019లో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం చట్టప్రకారం ఆదివాసీలుగా నిర్ధారించబడని వారంతా నేరస్థులు. కనుక వారిని అడవుల నుంచి గెంటివేయాలన్న తీర్పు ఆదివాసీల నెత్తిన కత్తిలా వేలాడుతూనే ఉంది. అటవీ, అటవీయేతర భూములను, ఉమ్మడి భూములను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా వున్నందున వీటిని నిర్దాక్షిణ్యంగా రద్దు చేయడానికి అటవీ సంరక్షణ నియమాల పేరుతో 2023 లో తీసుకొచ్చిన చట్టంతో ఆదివాసీలు ఇప్పటి వరకు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులూ అణచివేతకు గురవుతాయి. మరోవైపు ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్‌ను సృష్టిస్తామంటూ మోడీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించింది. గత మార్చిలో చత్తీస్ గఢ్ రాష్ట్రంలో 7000 ఎకరాల్లోని చెట్ల నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో గత మే నెలలో 2324 ఎకరాల్లో 1,23,000 చెట్లు నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు గత ఫిబ్రవరి, మార్చి నెలల్లో బైలదిల్లా 1, బైలదిల్లా 2, బైలదిల్లా 3 గనులను ప్రైవేటుపరం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన దంతెవాడ, కాంకేరు జిల్లాల్లో 7000 ఎకరాల గనులు 50 సంవత్సరాలకు లీజుకిచ్చారు. బాక్సైట్ ఖనిజాల కోసం తూర్పు కనుమలు జల్లెడ పడుతున్నారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం టెండర్లు పిలిస్తే 58 జాతీయ, అంతర్జాతీయ బహుళజాతి సంస్థలు దానికి హాజరయ్యారంటే ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్నదేమిటో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఎపిఐ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేస్తోన్న చర్యలు ఆదివాసీల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నాయి. అటవీ భూములలో టైగర్ జోన్లు, ఎలిఫెంట్ జోన్లు, ఎకో టూరిజం సౌకర్యాలు వంటి కొన్ని అటవీయేతర కార్యకలాపాలను ప్రభుత్వం అనుమతిస్తోంది. వీటికి ప్రపంచ బ్యాంకు నిధులను సమకూరుస్తోంది. అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా భారత దేశంలో గత 50 ఏళ్ళలో దాదాపు 5 కోట్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆదివాసీ ప్రాంతాల్లోని దీర్ఘకాలిక పోషకాహార లోపం, రక్తహీనత వారిని అనారోగ్య కుహరంలోకి నెడుతోంది. రక్షిత మంచినీరు, వైద్యం వారికి అందని ద్రాక్షగానే మిగిలింది.

ఇలాంటి పరిస్థితుల్లో ఆదివాసీలు తమ హక్కుల కోసం, ప్రత్యేక సంస్కృతీ సాంప్రదాయాల రక్షణకోసం, అడవులు, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజ మార్పుకోసం జరిగే ఉద్యమాల్లో ఆదివాసీల హక్కుల సాధన కూడా ఒక భాగం. ఆ ఉద్యమాల ద్వారానే ఆదివాసీల హక్కుల సాధన సాధ్యమవుతుంది.

## సృష్టికి మూలమే మాతృత్వం..

### స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు



అమరావతి, సృష్టికి మూలమే మాతృత్వమని గర్భిణీలు బలమైన పౌష్టికాహారంతో తీసుకోవడంతోపాటు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకూడదని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట వెంకట సుబ్బారావు అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన బెజ్జం నాగేశ్వరరావు సహకారముతో అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివిధ వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చినటువంటి గర్భిణీలకు శనివారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ చిన్నప్పుడు స్కూల్ కి వెళ్ళేటప్పుడు ఆటలు ఆడుకునేటప్పుడు ఎంత ఆనందంగా గడిపారో అలాగే బిడ్డ జన్మించేంతవరకు ఉండాలన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ స్త్రీ గర్భం దాల్చిన నాటి నుండి డెలివరీ అయ్యేవరకు వైద్యుల సూచనలను పాటించాలని పౌష్టికాహారం తీసుకుంటేనే బిడ్డ పుట్టిన ఎటువంటి అనారోగ్య సమస్యలురావన్నారు. జన చైతన్య సమితి ప్రతినిధులు ప్రతి నెల 9వ తేదీన గర్భిణీలకు క్రమం తప్పకుండా బలమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్న నిర్వాహకులు అభినందనీయులని అన్నారు. ప్రతిరోజు పాలు, ఆకుకూరలు తప్పక తీసుకోవాలని పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ సృష్టిలో మాతృత్వానికి మించిన మాధుర్యం మరొకటి లేదని ఈసృష్టికి మూలమే మాతృత్వం అని అలాంటి వారికి పౌష్టికాహారాన్ని అందించడం ఎంతో తృప్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ బొబ్బల సౌజన్య,జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,బెజ్జం నాగేశ్వరరావు,మేకల శ్రీనివాసరావు,డాక్టర్ ఎం మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. గర్భిణీలకు పెరుగన్నం,కోడిగుడ్లు,డ్రై ఫ్రూట్స్ లడ్డులు,రాగి జావా, బెల్లం శనగ విత్తనాలతో తయారుచేసిన చెక్కలు, డ్రాగన్ ఫ్రూట్స్,బత్తాయి కాయలు పంపిణీ చేశారు.

## మెగా రక్షా బంధన్:

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌లకు రాఖీలు కట్టిన ఫోటోలని అన్ లైన్ లో షేర్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు

దేశవ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మెగా ఫ్యామిలీ ఈ పండుగను ఆనందంగా జరుపుకుంది. ఈ సందర్భంగా నిహారిక కొణిదెల తన అన్నలైన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌లకు రాఖీలు కట్టిన ఫోటోలని అన్ లైన్ లో షేర్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు

# భారీ వర్షం పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

సి. బెలగల్ మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి శనివారం ఉదయం భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లాయి. గత రెండు నెలలుగా సరైన వర్షాలు లేక ఎండిపోతున్న మిరప, పత్తి, పంటలకు భారీ వర్షంతో ఉపశమనం లభించిందని రైతులు తెలిపారు. భారీ వర్షానికి పలుచోట్ల పంట పొలాలు మునిగి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. సి.బెళగల్ మండల వ్యాప్తంగా శనివారం 57.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని ఏఎస్ఓ ఆదినారాయణ తెలిపారు.


అన్నదాతకు ఊరట:

భూగర్భ జలాలు అడుగంటిపోతున్న తరుణంలో భారీ వర్షాలు అన్నదాతకు ఊరటనిస్తున్నాయి. ప్రధానంగా వాగుల వెంట, బోర్లు, బావులలో నీటిమట్టం పెరుగుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్లో విత్తనాలు నాటిన సమయం నుండి ఇప్పటి వరకు సరైన వర్షాలు లేక సతమతమవుతున్న సమయంలో భారీ వర్షంతో రైతుల కష్టాలు తీర్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

# రాఖీ రక్షా సూత్రం విశిష్టత

## పురాణాల ప్రకారం

## భర్తకు భార్య రాఖీ కట్టొచ్చు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 9 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ప్రాచీన కాలంలో "రక్షా సూత్రం" వేదాలలో "రక్షా సూత్రం" కట్టే ఆచారం ఉంది, ఇది కేవలం అన్నాచెల్లెళ్లకు మాత్రమే కాకుండా, యుద్ధం,లేదా కఠినమైన పనులకు వెళ్లే, రాజు,యోధుడు,గురువు, భర్త, ఇలాంటి ప్రియమైన వారి రక్షణ, విజయం కోసం, కట్టే పవిత్రమైన దారం, పురాణాల ప్రకారం పూర్వం దేవతలకు,రాక్షసులకు, మధ్య 12, సంవత్సరాల భీకర యుద్ధం జరిగింది, ఆ సమయంలో దేవతల రాజు దేవేంద్రుడు, నిర్వీర్యుడై తలదాచుకుంటాడు, బర్తను గమనించిన ఇంద్రాణి, యుద్ధంలో పోరాడడానికి, పార్వతీ పరమేశ్వరులను పూజించి, భర్త దేవేంద్రుడి చేతికి, రక్ష కట్టి యుద్ధానికి పంపుతుంది, అలా వెళ్లిన దేవేంద్రుడు, సమరంలో గెలిచి, తిరిగి త్రిలోకాధిపత్యాన్ని పొందుతాడు, భార్యలు భర్త క్షేమాన్ని, పురోగతిని, తలపెట్టిన పనిలో విజయం సాధించాలని, ఆశిస్తూ రాఖీ కట్టవచ్చు, నేటి కాలంలో రాఖీ పండుగను, అన్నాచెల్లెళ్ల పండుగగా భావిస్తారు, కానీ పూర్వం ఇది రక్షణ,శుభం కోసం కట్టే పవిత్రమైన బంధం, భార్య, తల్లి,చెల్లెలు,- ఎవరికైనా తమ ప్రియమైన వారికి రక్షా సూత్రం కట్టవచ్చు....

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఆగస్టు 09 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం టేకుల తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సపావట్ శంకర్ - పద్మ ల కూతురు శ్రీ దివ్య - తులసి గోపాలకృష్ణుడు ( ఆంధ్ర ప్రదేశ్, ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం, కలగర గ్రామ వాస్తవ్యులు బాణావత్ లచ్య - రాజమ్మ ల కుమారుడు) ల వివాహం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం నాడు ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి, కలకాలంమంచి దాంపత్యంతో, సుఖంగా జీవించాలని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అంతకుముందు ఉదయం రాఖీ పౌర్ణమి వేడుకలలో భాగంగా సోదరి తో రాఖీ కట్టించుకుని, ఆశీర్వాదం తీసుకుని ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ రాఖీ పౌర్ణమి రోజున, అక్క తమ్ముళ్లు, అన్నా చెల్లెలు ఎక్కడ ఉన్నా తమ సోదరులకు రాఖీలు కట్టడం వలన తమ బంధం మరింత బలపడే అవకాశం ఉందని, జీవితంలో కొన్ని సందర్భాల్లో జరిగే పొరపాట్లను కూడా సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని నిజమైన బంధానికి రాఖి గుర్తుగా నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లెలు సైదమ్మ, కుటుంబ సభ్యులు మహేష్ బాబు, ధనలక్ష్మి కవిత, బానోతు నరసింహ నాయక్, బంధువులు మరియు తదితరులు పాల్గొన్నా



# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి బైపాస్ రోడ్డు లోని నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ సమీపంలో శనివారం గుర్తు తెలియని యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఉన్నాడు. పిడుగురాళ్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. పోలీసులు మెడికల్ కాలేజీ ఆవరణలో పనిచేస్తున్న కార్మికులను ఇతని వివరాలు అడగగా, మేము కొత్తగా చూస్తున్నామని మాకు తెలియదు అని అన్నారు. పోలీసులు అతని వద్ద చెక్ చేయగా, జేబులో నాలుగు రకాల టాబ్లెట్లు ఉన్నాయని, ఏదో రాసుకోవడానికి ఒక పుస్తకం దగ్గర ఉంచుకున్నాడు అని పోలీసులు తెలిపారు. కాని దాంట్లో ఎటువంటి వివరాలు లేవన్నారు. అనారోగ్య కారణాలతో చేసుకున్నారా లేదా మరి ఇతర కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడా, లేదా ఎవరైనా ఇతని హత్య చేసి ఈ విధంగా చిత్రీకరించారా అనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

## పలువురికి తీవ్రగాయాలు

కావలి ఉలవపాడు మండలం చాగోలు వద్ద శనివారం తెల్లవారుజమున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో ముగ్గురు వెంకట నరసమ్మ(42) సుభాషిణి(35) అభిరామ్(26) మృతి చెందారు. గాయపడ్డ వారిలో మరో ఇద్దరి పరిస్థితి విషమం, ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుల డెడ్ బాడీలతో పాటు తీవ్రంగా గాయపడిన వారిని కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతులు బాధితులు పలనాడు జిల్లా మాచవరం మండలం గణేష్ ని పాడు గ్రామస్తులుగా గుర్తించారు.

తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని తుఫాను వాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. ప్రమాదం ఘటన పై కుటుంబ సభ్యులకు ఉలవపాడు పోలీసులు సమాచారం అందించారు. ప్రమాద సమయంలో తుఫాను వాహనంలో 13 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం

# నూలు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్




**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు 9 (ప్రజాబలం ప్రతినిధి)**నూలు పౌర్ణమి సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని మార్కండేయ దేవస్థానంలో మార్కండేయ శోభాయాత్ర ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ర్యాలీలో ప్రభుత్వ విప్ పాల్గొని దేవాలయం నుండి నేతన్న విగ్రహం వరకు అందరితో కలివిడిగా నడుస్తూ ప్రతి నేతన్నతో మాట్లాడుతూ శోభాయాత్రలో పాల్గొని నేతన్న విగ్రహం నికి నేతన్న నేసిన వస్త్రం తో పాటు పూలమాల వేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు నేతన్నలను మార్కండేయ స్వామి చల్లగా చూడాలని కోరుకున్నారు. నేతన్నలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి కుల బంధువులు సిరిసిల్ల పట్టణ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

# వర్షాకాలంలో వచ్చే వ్యాధులు

## తీసుకోవలసిన ముందు జాగ్రత్తచర్యలు

## డాక్టర్ ఎండి సిహెచ్. తిరుపతిరావు..



కరీంనగర్ ఆహ్లాదకరంగా ఉన్నప్పటికీ, వర్షం మీకు మరియు మీకుటుంబానికి తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగించే వైరస్ లు మరియు అంటువ్యాధులను కూడా పుష్కలంగా తీసుకువస్తుంది.తేమతో కూడిన వాతావరణం, భారీ వర్షాలు మరియు గాలులతో కూడిన వాతావరణం అనేక అంటువ్యాధులను వ్యాప్తి చేస్తాయి.

వర్షాకాలంలో,మన రోగ నిరోధక వ్యవస్థలు బలహీనపడతాయి ఇది నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు పెరగడానికి దారితీస్తుంది.వర్షాకాలంలో, అనేక వైరస్ లు, బ్యాక్టీరియా మరియు ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఇతర సీజన్ లతో పోలిస్తే రెట్టింపు అవుతుంది. పెరిగిన గాలి తేమ, మరియు తేమ బూజు, శిలీంధ్రాలు మరియు బ్యాక్టీరియాతో సహా సూక్ష్మజీవుల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, అలాగే ప్రమాదకరమైన సూక్ష్మక్రిములు, ఇది అనేక రకాల వ్యాధుల వ్యాప్తికి దారితీస్తుంది డాక్టర్ ఎండి సిహెచ్. తిరుపతిరావు అన్నారు.అనేక ఋతుపవన వ్యాధులు ఒకరి ఆరోగ్యంపై గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపే వరకు నిర్ధారణ చేయలేరు. ముందస్తుగా గుర్తించడం మరియు కొన్ని ప్రాథమిక నివారణ మరియు పరిశుభ్రత విధానాలు ఈ కాలంలో మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతాయి.అత్యంత తరచుగా వచ్చే కొన్ని ఋతుపవన వ్యాధులు, అదేవిధంగా కొన్ని నివారణ చిట్కాలను మనం ఇప్పుడు చూద్దాం

:మలేరియా:

మలేరియా అనాఫిలిస్ అని పిలువబడే దోమల ద్వారా వ్యాప్తి చెందుతుంది. మలేరియా కలిగించే పరాన్నజీవి అనాఫిలిస్ మినిమస్ వర్షాకాలంలో సంతానోత్పత్తి చేస్తుంది. ఈ వ్యాధి ఎక్కువగా నీటిలో మరియు నీటి ప్రవాహాలలో దోమలు సంతానోత్పత్తి చేయడం వల్ల నీరు నిలిచిపోవడం వల్ల సంభవిస్తుంది, ఇది తీవ్రమైన జ్వరాన్ని 105 డిగ్రీల సెల్సియస్ వరకు, కలిగిస్తుంది, ఇది చాలా రోజులు ఉంటుంది. మలేరియా లక్షణాలలో అధిక జ్వరం, శరీర అసౌకర్యం, చలి మరియు అధిక చెమట వంటివి ఉంటాయి.డెంగ్యూ జ్వరం,డెంగ్యూ జ్వరం దోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది, ఇది నిలకడగా ఉన్న నీటిలో సంతానోత్పత్తి చేస్తుంది. బక్కెట్లు, డ్రమ్ములు, పూల కుండలు, బావులు మరియు చెట్ల రంధ్రాలు వంటివి. దోమ కుట్టిన తరువాత డెంగ్యూ జ్వరం అభివృద్ధి చెందడానికి నాలుగు నుండి ఏడు రోజులు పడుతుంది. డెంగ్యూ జ్వరం అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, తక్కువ ప్లేట్ లెట్ కౌంట్ మరియు హైపర్ సెన్సిటివిటీ ద్వారా వర్గీకరించబడుతుంది.

చికున్ గున్యా:

చికున్ గున్యా అనేది దోమలు ద్వారా వ్యాప్తి చెందే ప్రాణాంతకం కాని వైరల్ వ్యాధి, ఇది నిలకడగా ఉన్న నీటిలో పొదగబడుతుంది. ఈ దోమలు నిలకడగా ఉన్న నీటిలో సంతానోత్పత్తి చేస్తాయి మరియు రాత్రిపూట మాత్రమే కాకుండా పగటిపూట కూడా మిమ్మల్ని కాటు వేయగలవు. వీటిని ఓవర్ హెడ్ ట్యాంకులు, మొక్కలు, పాత్రలు మరియు నీటి పైపుల్లో కనుగొనవచ్చు. చికున్ గున్యా లక్షణాలలో తలనొప్పి, కండరాల నొప్పి, తీవ్రమైన కీళ్ల నొప్పి, అధిక జ్వరం, అలసట మరియు చలి వంటివి ఉంటాయి

.టైఫాయిడ్:

టైఫాయిడ్ అనేది సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధి, ఇది తగినంత పారిశుధ్యం లేకపోవడం వల్ల వ్యాప్తి చెందుతుంది. చెడిపోయిన లేదా బహిర్గతమైన ఆహారాన్ని తినడం మరియు కలుషితమైన నీటిని త్రాగడం ద్వారా టైఫాయిడ్ వ్యాప్తి చెందుతుంది. టైఫాయిడ్ జ్వరం అంటువ్యాధి. ఇది వర్షాకాలంలో వచ్చే అనారోగ్యం. కలుషితమైన ఆహారం మరియు నీరు ఈ వ్యాధికి అత్యంత సాధారణ కారణాలు. టైఫాయిడ్ లక్షణాలలో ఎక్కువసేపు అధిక ఉష్ణోగ్రత, బలహీనత, పొత్తికడుపు నొప్పి, మలబద్ధకం, తలనొప్పి, జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పి, గొంతు నొప్పి మరియు వాంతులు ఉంటాయి.

కలరా:

కలరా పారిశుధ్యం మరియు పరిశుభ్రత లోపించడం, అలాగే కలుషితమైన ఆహారం మరియు నీరు తీసుకోవడం వల్ల వస్తుంది, మరియు విరేచనాలు మరియు చలనాన్ని కోల్పోవడం వల్ల వస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే కలరా ప్రాణాంతకం కావచ్చు. తక్కువ రక్తపోటు, కండరాల తిమ్మిరి, వేగవంతమైన హృదయ స్పందన రేటు మరియు పొడి శ్లేష్మ పొర కలరా యొక్క కొన్ని సంకేతాలు.కామెర్లు:కామెర్లు అనేది నీటి ద్వారా వ్యాపించే వ్యాధి. ఇది కలుషితమైన ఆహారం మరియు నీటి ద్వారా వ్యాప్తి చెందుతుంది, అదేవిధంగా తగినంత పారిశుధ్యం లేకపోవడం వల్ల కాలేయం విఫలం అవుతుంది. శరీరం బిలిరుబిన్ ను సరిగ్గా జీవక్రియ చేయనప్పుడు, ఇది చర్మం, శ్లేష్మ పొరలు మరియు కళ్ళు పసుపుగా మారడానికి కారణమవుతుంది. కామెర్లు సాధారణంగా అంతర్లీన పరిస్థితి వల్ల వస్తుంది, ఇది కాలేయం ఎక్కువ బిలిరుబిన్ ను ఉత్పత్తి చేయడానికి కారణమవుతుంది లేదా దానిని తొలగించకుండా నిరోధిస్తుంది. కామెర్లు బలహీనత మరియు అలసటకు కారణమవుతాయి, అలాగే పసుపు మూత్రం, కళు పసుపుగా మారడం మరియు వాంతులు అవుతాయి.

జలుబు మరియు ఫ్లూ:అత్యంత తరచుగా వైరల్ ఇన్ఫెక్షన్లు, జలుబు మరియు ఫ్లూ, ఋతుపవనాలు ఆకస్మిక ఉష్ణోగ్రత మార్పుల వల్ల ప్రేరేపించబడతాయి. జలుబు మరియు ఫ్లూ అనేవి ముక్కు, నోరు, గొంతు మరియు ఊపిరితిత్తులతో సహా ఎగువ శ్వాసకోశ వ్యవస్థ యొక్క అనారోగ్యాలు. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్న వ్యక్తులు..ముక్కు కారటం, గొంతు నొప్పి, నీరు కారడం, కళ్ళు, జ్వరాలు మరియు చలికి కారణమయ్యే అంటువ్యాధులకు ఎక్కువగా గురవుతారు.

లెప్టోస్పిరోసిస్:

లెప్టోస్పైరోసిస్ అనేది బ్యాక్టీరియా సంక్రమణ, ఇది జంతువుల నుండి మానవులకు వ్యాప్తి చెందుతుంది. అనేక జంతువులు ముఖ్యంగా కుక్కలు, ఎలుకలు మరియు వ్యవసాయ జంతువులు, జీవిని తీసుకువెళతాయి, ఇది వారి మూత్రం ద్వారా మట్టి మరియు నీటిలో కలుస్తుంది. నీటితో నిండిన భూభాగం గుండా వెళ్ళేటప్పుడు, ఈ వ్యాధి ప్రధానంగా బహిరంగ గాయాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. తలనొప్పి, కండరాల అసౌకర్యం, వాంతులు, విరేచనాలు మరియు చర్మంపై దద్దుర్లు వంటివి లెప్టోస్పిరోసిస్ యొక్క కొన్ని లక్షణాలు ఉంటాయి.. డాక్టర్ ఎండి సిహెచ్. తిరుపతిరావు అన్నారు.

# ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు.

## అడ్లూరి మంత్రి లక్ష్మణ్ కుమార్





ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు దీన్ని ధీర దినోత్సవం కూడా పిలుస్తారు.
ఆదివాసి సమాజం వైభవమైన సంస్కృతి సంప్రదాయాలు సహజ వనరుల పరిరక్షణలో వారి పాత్ర మానవజాతి అందించిన అమూల్యమైన జ్ఞానం వారసత్వాన్ని గుర్తించి గౌరవించడమే ఈ దినోత్సవ లక్ష్యం.
1994 ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది.
గిరిజనులు ఆదివాసీ ల తినే ఫుడ్ సజ్జలు కొర్రలు ఇపుడు గొప్ప వాళ్ళు , ధనవంతులు అందరూ తింటున్నారు
ఎంతో ఆరోగ్యం గా గిరిజనులు ఆదివాసీ లు ఉండే వాళ్ళు
ఆదివాసీ లు సాగు చేసుకునే భూముల జోలికి వెళ్లొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు
భూముల పై పూర్తి హక్కులు ఉండేలా పట్టాలు ఇస్తున్నారు
ఈరోజు పండుగ కాబట్టి తక్కువ మంది వచ్చారు వచ్చే ఏడాది నుంచి 10 రోజుల ముందే ఏర్పాట్లు చేసి 10 వేల మంది తో కార్యక్రమం చేస్తాము
గిరిజనులు ఆదివాసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ప్రయోజనము అయ్యింది.
తెలంగాణ రాష్ట్రంలో గోల్డ్ కోయ లంబాడి చెంచు కులం తో పాటు తదితర 32 గిరిజన వర్గాలు నివసిస్తున్నాయి.
రాష్ట్ర జనాభాలో 9.08% మంది షెడ్యూల్ తెగల వర్గానికి చెందినవారు.
అదిలాబాద్ ఆసిఫాబాద్ భద్రాది కొత్తగూడెం ఖమ్మం మహబూబాద్ ములుగు నాగర్ కర్నూల్ వంటి జిల్లాలో ఎక్కువ షెడ్యూల్ ప్రాంతాలు ఉన్నాయి.
డిసెంబర్ 2023 నుండి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సాహసభ్యతమైన నిర్ణయాలు తీసుకుంది
ఏడాది %ఋుణమాఫీ% కింద రూ. 17,168 కోట్లు కేటాయించడం జరిగింది ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం.
అలాగే గిరిజన సంక్షేమ శాఖకు రూపాయలు 6860 కోట్లు కేటాయించడం జరిగింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి ఇంత భారీ మొత్తంలో కేటాంపు ఇదే ప్రథమం.
ప్రపదమంగా అడవి హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ కింద ఉన్న భూములకు సోలార్ పంపుల ద్వారా సాగు సౌకర్యం కల్పించడం జరిగింది.
వచ్చే మూడేళ్లలో రూపాయలు 12,600 కోట్లు పెంచి రెండు లక్షల రైతులకు ఆరు లక్షల ఎకరాల భూమి కవర్ చేయటం జరుగుతుంది.
గిరిజన ఆవాసాలకు రోడ్డు సౌకర్యం కల్పించే ఉద్దేశంతో రూపాయలు 769.54 కోట్లతో 429 సుదూర గిరిజన ప్రాంత ఆవాసాలకు బిటి రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుంది.
ఇందులో మూడు ప్రధాన ఐటీడీఏ పరిధిలోని ఉట్నూరు ఏటూరు నాగారం భద్రాచలంలో గల 11 జిల్లాల పరిధిలో 235 ఎస్టి ఆవాసాలకు అలాగే రూ. 297.27 కోట్లతో 193 మైదాన ప్రాంత గిరిజన ఆవాసాలకు రోడ్డు సౌకర్యం కల్పించబడుతుంది.
విద్యారంగలో విప్లవాత్మకమైన ఫలితాలు సాధిస్తున్నావా సాధిస్తున్నామని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఆశ్రమ పాఠశాలలు గురుకులాలు మరియు ఏకలవ్య పాఠశాలల ఏర్పాటుతో గిరిజన విద్యకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టడం జరిగింది.
అలాగే 326 ఆశ్రమ పాఠశాలలో 220 పాఠశాలలు 100% ఫలితాలు సాధించాయి.
ప్రతిష్టాత్మమైన జై మెయిన్స్ లో 127 మంది ఎన్ఐటీలకు 82 మంది ఐఐటీలకు అర్హత సాధించారు అలాగే %నీటు% లో 62 మంది మెడికల్ సీట్లు సాధించారు.
ఐటీడీఏ పరిధిలో 8,750 %గ్రూ+౦% లకు 13,266 ఇండ్లు , ఇలా రాష్ట్ర రిజర్వ్ కోటా కింద మొత్తం 22, 016 ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది
గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో 35 మొబైల్ మెడికల్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగింది చెంచు కొలామి కొండారెడ్డి వంటి దూర ప్రాంత గిరిజనుల కోసం ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది.
రాష్ట్రంలోని అన్ని 12,478 గిరిజన గ్రామాలకు 100% విద్యుదీకరణ చేయడం జరిగింది.
తెలంగాణ లో గత ప్రభుత్వాలు ఏళ్ల తరబడి గిరిజన సంక్షేమాన్ని సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసింది.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఎనిమిది నెలలోనే ఎన్నో నూతన పథకాలు అమలు చేస్తుంది అందులో భూహక్కుల నుండి విద్య ఆరోగ్యం సంస్కృతి వరకు ప్రతి రంగంలో గౌరవం అవకాశాలు అభివృద్ధికి పెద్దపీట వేసింది.
పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క గారి కామెంట్స్
ఎంత ఎత్తుకు ఎదిగిన ఉన్నత స్థాయి కి వెళ్లిన మన పూర్వ స్థితి , అస్తిత్వం మర్చిపోవద్దు
మన తిండి గూర్చి తప్పు గా మాట్లాడేవాళ్ళు పేదోళ్లు వెనుకబడ్డ బడ్డ వాళ్లు తినే ఫుడ్ అని అనేవారు ..ఇప్పుడు అదే తిండి స్టార్ హోటల్స్ లో రొట్టె, అంబలి బదులుగా సూప్ పేరిట తింటున్నారు .దీని బట్టి అర్థం చేసుకోవచ్చు ..మన పూర్వీకులు ఫుడ్ ఎంతో గొప్పది బలవర్ధకమైందని
బయట సమాజానికి ఎంతో దూరంగా ఉన్న మన ఆదివాసీలు ,గిరిజనులు ఎంతో మంచి ఫుడ్ ఆహారాన్ని తిని ఆరోగ్యం గా ఉన్నారు
గట్టిగా బలంగా ఉండాలంటే మన ఆదివాసీ ప్రాంతాల్లో బతకాలి.
కరోన టైం లో కోట్లు రూపాయలు వున్నా ఆస్పిటలు ఉన్న వాళ్ళు చనిపోయారు గ్రామాల్లోఉన్న వారు ఎక్కువ చనిపోలేదు..
ట్రైబల్స్ కోసం కు సీఎం రేవంత్ రెడ్డి గారు ఎంతో చేస్తున్నారు డైట్ , కాస్మటిక్ చార్జీలు పెంచారు
గిరిజన ఆవాసాలకు సోలార్ పవర్ ఇస్తున్నారు
బడ్జెట్ లో 15 వేల కోట్లు గిరిజన శాఖ కు కేటాయించారు
ఆదివాసీ గిరిజనులు అని చెప్పుకునేందుకు బయపటొద్దు ...మన జాతి గూర్చి గొప్పగా గర్వంగా చెప్పుకోవాలి
అందరూ ఉన్నత చదువులు చదువు కొని మంచి స్థాయి లో ఉండేలా కోరుకుంటున్నా
ం చదువు లేదు అన్న స్థాయి నుండి ఈ సారి ఇంటర్, పది ఫలితాలు లో స్టేట్ 1,2 ఆదివాసీ జిల్లా లు ములుగు, ఆసిఫాబాద్, మహాముబాబాద్ జిల్లాలకు వచ్చాయి.
గిరిజన ఆదివాసుల కళారూపాల ప్రదర్శన అస్తిత్వాన్ని పూర్వ జీవనాన్ని తెలుసుకునేందుకు అప్పట్లో మన పూర్వీకులు ఎలా పాటలు పాడేవారు, ఆడేవారు అనేది తెలుసుకునేందుకు ఇది చక్కటి అవకాశం.
ఎంత ఎదిగినా మన పూర్వీకులను , మన జాతులను భాషను గ్రామాల గూర్చి సగర్వంగా చెప్పుకోవాలి.
విద్య ఎంతో ప్రాముఖ్యమైనది కాంగ్రెస్ ప్రభుత్వం చెంచుపేటలో కూడా ఐటీడీఏ ఆధ్వర్యంలో పాఠశాలలను నెలకొల్పడం జరిగింది .
చదువుతోపాటు సంస్కృతి , సంస్కారం కూడా ఎంతో ముఖ్యం.
ం మన పూర్వీకులు తినే ఆహారం శాస్త్రీయంగా ఉండేది దానివల్ల శక్తి మంచి ఆరోగ్యము బలాన్ని ఆరోగ్యాన్ని కాపాడుకొంటూ 100 ఏళ్ళు బతికేవారు.
అప్పట్లో ఆయుర్వేద వైద్యాన్ని మాత్రమే తీసుకునేవారు.
బాగా చదువుకొని జీవితంలో స్థిరపడ్డాక మీ సొంత గ్రామాన్ని, గూడాన్ని , తాండను చెంచుపేటను మరవద్దు.
మీరు పట్టణ ప్రాంతాల్లో లేదా ఇతర ప్రాంతాల్లో స్థిరపడటం వల్ల బాయిలర్ కోడిలా తయారవుతారు
అదే గ్రామాల్లో నివసిస్తే వానకు నానడం , ఎండకు ఎండడం ..చలికి తట్టుకోవడం ఇలా మూడు కాలాల పాటు శరీరం ఎంతో దృఢంగా బలంగా ఉండి గట్టిగా రాయిలా తయారవుతారు
వివిధ జిల్లా ల తెగల నుంచి వచ్చిన గిరిజనులు ఆదివాసీ లకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శు భాకాంక్షలు ఇక్కడ కళారూపాలు మన సంస్కృతి సంప్రదాయలు అద్దంపట్టేవిధంగా ప్రదర్శించిన కళాకారులకు ధన్యవాదాలు.
రాం చంద్ర నాయక్, డిప్యూటీ స్పీకర్ గారి కామెంట్స్ :
గత 10 ఏళ్ళు ఎస్టి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు
ట్రైబల్ శాఖ ను నిర్వీర్యం చేశారు
మా ప్రభుత్వం అన్నింటినీ సరి చేస్తుంది
పెండింగ్ నిధులు రిలీజ్ చేయాలని మంత్రి అడ్లూరి ని కోరుతున్న
ఆదివాసీ గిరిజన క్రీడ కారులు ను ఆదుకోవాలని కోరుతున్న
తాండల అభివృద్ధి, ఉపాధి హామీ, పోడు పట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అయింది
డైట్ కాస్మొటిక్ చార్జీలు పెంచాం.
అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ తన ఆట పాటలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు
ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ తన ఆట పాటలతో ప్రేక్షకులను విశేషంగాఆకట్టుకున్నారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ వికలాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి %డ% కమిషనర్ డా.వి.ఎస్. అలగు వర్షిని, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ వి సర్వేశ్వర్ రెడ్డి ట్రైకార్ జిఎం శంకర్రావు, TGTWREIS కార్యదర్శి కె సీతలక్ష్మీ, %TCR & TI డైరెక్టర్ డా.వి. సముజ్వాల,%TGGCC GM% సీతారాం తదితరులు పాల్గొన్నా

## జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై సెక్రటేరియట్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్







కరీంనగర్ గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి.ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓ ఎఫ్ఆర్ భూముల వివరాలు పంపండి.సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్ పి డి సి ఎల్, సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు.అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నాం అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయి వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసింది ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గం లో ప్రారంభించాం ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, సీఎండీలు, ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఒడిస్సా నుండి కేరళకు గంజాయిని తరలిస్తుండగా పట్టుబడ్డారు

## జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం ఒడిస్సాలో గంజాయి కొనుగోలు చేసి తమిళనాడుకు తరలించే క్రమంలో నలుగురు నిందితులు బొండపల్లి పోలీసులకు పట్టుబడ్డారు. నిందితుల వద్ద నుండి 100 కిలోల గంజాయి, ఒక షిఫ్ట్ కారు, 4 సెల్ ఫోన్లు, రూ.2,500/-ల నగదు స్వాధీనం చేసుకున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు.
పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను త్వరలో పట్టుకుంటామన్నారు. బొండపల్లి పోలీసులకు రాబడిన ఖచ్చితమైన సమాచారంతో గొట్లాం బైపాస్ రోడ్డు జంక్షను వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా ఒడిస్సా నుండి మిళనాడు రాష్ట్రానికి షిఫ్ట్ కారులో గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితుల్లో ఒకరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 48 ప్యాకెట్లలో గల 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుడు ఇచ్చిన సమాచారంతో మరో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, 4గురు నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఆగస్టు 9న నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వివరాలను వెల్లడించారు

# ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు

## రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు. వారంలోపు వివరాలు పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశం.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 09(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి**/రాష్ట్రంలోని గ్రామపంచాయతీ భవనం నుంచి సచివాలయం వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు,శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి,ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు,సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి. ప్రావీణ్య వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. కలెక్టరేట్లు, పార్కింగ్ ప్రాంతాలు, క్యాంటీన్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలు సేకరించి వారం లోపు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు,నీటిపారుదల, రోడ్లు-భవనాల శాఖల పరిధిలోని ఖాళీ స్థలాల వివరాలు కూడా సమర్పించాలనిసూచించారు,కలెక్టరేట్లు రాష్ట్రవ్యాప్తంగా ఒకే నమూనాలో నిర్మించబడినందున, అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుండి పంపిస్తామని, కలెక్టరేట్ల వద్ద ఉన్న మెరుగైన డిజైన్లు కూడా పంపవచ్చని తెలిపారు,ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద పంపిణీ చేసిన 6.70 లక్షల ఎకరాల భూముల్లో 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకం ద్వారా ఉచిత సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు,ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, కలెక్టర్లు ఎటువంటి అలసత్వం లేకుండా నిర్ణీత గడువులో వివరాలు పంపాలని ఆదేశించారు,సందేహాలుంటే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,ఎస్ పిడిసిఎల్, ఎన్ పీడిసిఎల్, సీఎండీలు,ఆర్ఈడిసిఓ, వీసీ/ఎండి లను సంప్రదించాలని సూచించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు,ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి సంస్కృతిని భావితరాలకు అందిద్దాం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 09 :** ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, ఎంతో గొప్పతనం కలిగిన సంస్కృతిని కాపాడి భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన ఆదివాసీ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్, ఆదివాసి సంఘాల నాయకులకు గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గిరిజనులకు విద్య, వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలు కల్పించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని, గిరిజన యువత పిల్లలు పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గిరిజన మహిళలు,పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అందరిని అలరించాయి.శనివారం రోజున రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని బాలికలు జిల్లా కలెక్టర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో అధికంగా యూరియా వాడితే అనర్థమే ఏడిఏ రాంప్రసాద్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 9 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం లోని టేక్మాల్ మండల పరిధిలో గల, మల్కాపూర్, గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, వరి,పత్తి, క్షేత్రాలను పరిశీలించి, వరి పంట సాగులో అధికంగా యూరియా వాడితే, అనర్థమేనని సాధ్యమైనంత వరకు రసాయన ఎరువులను తక్కువగా వినియోగించుకోవాలని, ముఖ్యంగా వరి,సాగులో వృధా ఖర్చులను తగ్గించుకుంటే, అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు, వారి పైరు ఏపుగా పెరిగేందుకు, అధిక పిలకలతో దుబ్బు చేయడానికి, వెన్నులు బాగా రావడానికి నత్రజని చాలా అవసరమని, నత్రజని ఎరువు ( యూరియా ) ను పిలకలు పెట్టే దశలో, చిరు పొట్ట దశలో, రకాన్ని బట్టి ఎకరానికి ఒకసారికి 35, నుంచి 45,కిలోలు వేసుకోవాలని, అయితే కొందరు రైతులు పిలకల దశలోనాటిన 2, నుంచి 3, వారాల మధ్య సిఫార్సు చేసిన మోతాదు కంటే అధికంగా, ఎకరాకు 2, బస్తాల వరకు వేస్తున్నారు, ఈ దశలో అధికంగా యూరియా వాడడం వల్ల, పైరుకు లాభం కంటే ఎక్కువ నష్టమే జరుగుతుందని, పైరు విపరీతంగా పెరిగిపోవడం ముదురు ఆకుపచ్చ రంగుకు మారి, చీడలకు అధికంగా గురవుతుందన్నారు, పైరుకు వాడిన యూరియాలో, మొక్కలు కేవలం 30 నుంచి 35 శాతం మాత్రమే వినియోగించుకుంటాయని, మిగతాదంతా వృధాగా పోతుందని అన్నారు, దీని ద్వారా చీడల నివారణకు రైతు అధిక ఖర్చు భరించాల్సి వస్తుందని, గుళికల మందు కలిపి వాడొద్దు, చాలామంది రైతులు మొదటిగా, దుక్కిలో వేసే యూరియాతో పాటు 4, నుంచి 5, కిలోల గుళికల మందు కలిపి వాడుతుంటారు, గుళికల పురుగుమందు విడిగా వేయడానికి ఖర్చు అవుతుందని ఇలా చేస్తుంటారు, పురుగుల నివారణకు మందు రకాన్ని బట్టి ఎకరా కు 7,నుంచి 10,కిలోల గుళికలు వేయాల్సి ఉంటుంది, యూరియాలో 4, నుంచి 5, కిలోల గుళికలు కలిపివేస్తే, పురుగులు చావకపోగా, ఆ మందును తట్టుకునే శక్తిని సంపాదించుకుంటుంది, తర్వాత ఆ పురుగులపై ఇతర మందులు వాడిన నివారించడం కష్టమవుతుందని, పత్తిలో అయితే పేను బంక, పచ్చ దోమ, తెల్ల దోమ, వంటి పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటే, సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఇంద్రయ్య, రైతులు పాల్గొన్నారు....

# అన్నా చెల్లెల అనుబంధం రక్షాబంధన్



**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఆగస్టు 9** రక్షా బంధన్ సందర్భంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసం సోదరులు, సోదరీ మణులతో కోలాహలంగా మారింది. శనివారం రక్షా బంధన్ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు తన సోదరుమణులు రాణి, వాణి, లక్ష్మి లు రాఖీ లు కట్టి స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే సోదరులు తలసాని మహేష్ యాదవ్, ధర్మేందర్ యాదవ్, స్కైలాబ్ యాదవ్ లకు కూడా రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. అదేవిధంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ కు తన సోదరీమణులు శ్వేత, స్వాతి లు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు



# సిరిపురంలో ప్రజల్ని భయపెట్టిస్తున్న ఊర కుక్కలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 9( ప్రజాబలం )** మర్పల్లి మండలం గ్రామంలో ఊర కుక్కలు భయక్రాంతులకు గురి చేస్తున్నాయని గ్రామ ప్రజలు చిన్నపిల్లల్ని బయటికి పంపడానికి భయపడుతున్నారని తెలిపారు,స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఆరుబయట ఆడుకునే విద్యార్థులు మేకలు కోళ్లు గొర్రెలను పెద్దవాళ్లను కూడా భయపెట్టిస్తున్నాయి,ఇట్టి విషయంపై అధికారులు స్పందించి కుక్కల బెరడు నుండి చిన్న పిల్లల్ని విద్యార్థుల్ని కాపాడాలని అధికారులు స్పందించి వెంటనే చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తపరిచా

# అన్నాచెల్లెల అనుబంధం రక్షాబంధన్



**అమీర్పేట్‌లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )ఆగస్టు 9** మాజీ బీఆర్ఎస్ కార్పొరేటర్ శశికుమారి సీనియర్ నేత నర్సింహకు రాఖీ కట్టినారు ఈ సందర్భంగా శశికుమారి మాట్లాడుతూ, "నర్సింహ నాకు అన్నలాంటివారు. రాజకీయంగా మాత్రమే కాకుండా వ్యక్తిగతంగా కూడా నాకు ఎప్పటికీ మద్దతుగా ఉన్నారు. ఈ రోజు రాఖీ కట్టి ఆ బంధాన్ని మరింత బలపరిచారు" అని అన్నారు

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా ముత్యంపేట వేడుకలు




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 09 :** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ముత్యంపేట గ్రామం మండలం దండేపల్లి లో ఆదివాసి జెండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.శనివారం ఈ కార్యక్రమానికి గౌరవ పెద్దలు తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడిమెత తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముత్యంపేట గ్రామ పెద్దలు ముత్తె బాపు,తోట రమణయ్య,జంగిలి సాగర్,కొండ నరేష్,సుధాకర్,మాజీ సర్పంచ్ మరుసుకోల విట్టల్,పాల్గొనడం ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా ప్రధాన కార్యదర్శి కుసింగా వెంకటేశం పాల్గొనడం జరిగిందిజరిగింది.ఈ సందర్భంగా కుడిమెత తిరుపతి మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమం కు పెద్దపీట వేయాలని అలాగే వారి యొక్క హక్కులను రక్షించాలని కొమరం భీమ్ యొక్క ఆశయాలను సాధించాలని ఆదివాసి ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండలం లోని నాయకులు,గ్రామంలో నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా ఏఐసీసీ,టీపీసీసీ ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షురాలు పిలుపు మేరకు వేడుకలు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 09 :** క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు.మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల ఎమ్మెల్యే వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ...8-8-1942 సంవత్సరంలో భారతదేశం విడిచిపో అని చెప్పిన జ్ఞాపకం.ఆంగ్లేయులకు వ్యతిరేకంగా అహింస,సహాయ నిరాకరణ మూల సూత్రాలుగా సాగిన ఉద్యమం.బానిస సంకెళ్ళు తెంచి,స్వేచ్ఛా గీతం పాడిన తరుణం ఆంగ్లేయులను తరిమికొట్టిన పథమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతి నిధులు,నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 09 :** రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి.,ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి,సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు,ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజుల లోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు,ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17 వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలలు,ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి అడవి బిడ్డలకు సకల సౌకర్యాలు అందాలి. ఆ లక్ష్యం దిశగా అడవి తల్లి బాట అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. డోలీ మోతలు లేని గిరిజన గ్రామాలను కూటమి ప్రభుత్వం సృష్టిస్తుంది. ప్రకృతి ఒడిలో జీవిస్తూ.. నిరంతరం పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న నా ఆదివాసీ సోదర, సోదరీమణులకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలని అన్నారు.

# రిటైల్ ఉద్యోగులకు భద్రత: 'భారత రిటైల్ ఉద్యోగ సామాఖ్య' (BRUS) ఒక పరిష్కార మార్గం



తెలంగాణ యువకిడి ప్రతిపాదన: 'భారత రిటైల్ ఉద్యోగ సామాఖ్య' (బీ.ఆర్.యు,ఎస్.) తో సామాజిక భద్రత సాధ్యం

భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన రిటైల్ రంగం, కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తోంది. అయితే, ఈ రంగంలో పనిచేసే చాలా మంది కార్మికులు అసంఘటిత రంగంలో ఉన్నారు. ముఖ్యంగా చిన్న కిరాణా దుకాణాలు, షాపులు, వీధి వ్యాపారాల్లో పనిచేసే వారికి సరైన సామాజిక భద్రత లేదా ఆరోగ్య బీమా వంటి ప్రయోజనాలు లేవు. ప్రస్తుతం ఉన్న ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ESI) చట్టం ప్రకారం పది లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఈ నిబంధన వల్ల చిన్న దుకాణాల్లో పనిచేసే వేలాదిమంది కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉంటున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా, వెంకట్ రమణ వంజరి అనే ఒక పౌరుడు ఒక వినూత్నమైన ప్రతిపాదనను ప్రభుత్వానికి సూచించారు: అదే 'భారత రిటైల్ ఉద్యోగ సామాఖ్య' (BRUS). ఇది ఒక స్వతంత్ర సంస్థ కాదు, రిటైల్ రంగ కార్మికులను ESI వ్యవస్థలోకి అధికారికంగా తీసుకురావడానికి రూపొందించిన ఒక మధ్యవర్తిత్వ వ్యవస్థ. ఈ విధానం అమలులోకి వస్తే, చిన్న దుకాణాల్లో పనిచేసే ప్రతి కార్మికుడికి ఆరోగ్య భద్రత, ఆర్థిక సహాయం మరియు వైకల్య ప్రయోజనాలు వంటివి లభిస్తాయి. BRUS ఎలా పనిచేస్తుంది? : BRUS వ్యవస్థను ట్రేడ్ లైసెన్స్ , డ్రగ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్ కు అనుసంధానించడం ఈ ప్రతిపాదనలోని ప్రధాన అంశం. దీనివల్ల ప్రతి చిన్న షాపు యజమాని తప్పనిసరిగా BRUS లో నమోదు చేసుకోవాలి. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ఒక డిజిటల్ ప్లాట్‌ఫామ్ (యాప్)ను రూపొందించాలి.

ఈ యాప్ ద్వారా యజమానులు తమ షాపును, అందులో పనిచేస్తున్న ఉద్యోగులను సులభంగా నమోదు చేసుకోవచ్చు, అలాగే వారి నెలవారీ ESI వాటాలను చెల్లించవచ్చు. యాప్ ద్వారా సేకరించిన సమాచారం మరియు చెల్లింపుల డేటాను నేరుగా ESI కార్పొరేషన్‌కు పంపుతారు. ESI కార్పొరేషన్ ఈ డేటాను ఒకే వ్యవస్థ నుంచి వచ్చినట్లుగా పరిగణించి, ప్రతి కార్మికుడికి ESI ప్రయోజనాలను వర్తింపజేస్తుంది. దీనివల్ల ESI చట్టంలో పెద్ద మార్పులు చేయాల్సిన అవసరం ఉండకపోవచ్చు. అంతేకాకుండా, షాపును మూసివేసేటప్పుడు కూడా యజమాని యాప్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలి, తద్వారా ఉద్యోగుల బాధ్యతలు పూర్తయ్యాయో లేదో ప్రభుత్వం నిర్ధారించుకోవచ్చు. ఇది పారదర్శకతను పెంచుతుంది. ప్రయోజనాలు మరియు సవాళ్లు:

ఈ విధానం అమలులోకి వస్తే, చిన్న షాపుల్లో పనిచేసే కార్మికులకు సామాజిక భద్రత లభించడమే కాకుండా, రిటైల్ రంగం మరింత క్రమబద్ధీకరించబడుతుంది. యజమానులకు కూడా కొంత జవాబుదారీతనం పెరుగుతుంది. అయితే, ఈ విధానాన్ని విజయవంతం చేయడానికి కొన్ని సవాళ్లను అధిగమించాల్సి ఉంటుంది. చిన్న వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించడానికి, తొలి ఐదేళ్ల పాటు యజమాని వాటాలో కొంత భాగాన్ని ప్రభుత్వం భరించాలని ఈ ప్రతిపాదనలో సూచనా. అలాగే, ఈ వ్యవస్థను పర్యవేక్షించడానికి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక పాలక మండలిని ఏర్పాటు చేయాలి. BRUS వ్యవస్థ విజయవంతంగా నడవడానికి, ఒక బలమైన, పారదర్శక పాలక మండలిని ఏర్పాటు చేయాలి. కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు చెందిన ఒక సీనియర్ అధికారిని చైర్మన్‌గా నియమించాలి. ఈ మండలిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, రిటైల్ వ్యాపార సంఘాలు, కార్మిక సంఘాలు మరియు BRUS కార్పొరేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉండాలి. ఈ మండలి %దీ=ఖూ% యొక్క విధానాలు, నియమాలు మరియు ఆర్థిక లావాదేవీలను పర్యవేక్షిస్తుంది.

ఈ విధానం మెరుగైనది ఎందుకు?: ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న ఇ-శ్రమ్ వంటి పథకాలు మంచివే అయినప్పటికీ, అవి ప్రధానంగా స్వచ్ఛంద నమోదుపై ఆధారపడి ఉన్నాయి. దీనికి భిన్నంగా, ESI వ్యవస్థ మెరుగైన ఫలితాలను ఇస్తుంది: తప్పనిసరి ట్రేడ్ లైసెన్స్ ,డ్రగ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్ కు అనుసంధానం చేయడం వల్ల చిన్న షాపులు కూడా తప్పనిసరిగా ఉద్యోగులను నమోదు చేయాలి. డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా అన్ని లావాదేవీలు పారదర్శకంగా, రికార్డ్ చేయబడతాయి. ఒకే వ్యవస్థ కింద రిటైల్ ఉద్యోగులందరికీ ESI ప్రయోజనాలు వర్తిస్తాయి.

ఈ వ్యవస్థ విజయానికి రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తప్పనిసరి. ట్రేడ్ లైసెన్స్ ,డ్రగ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్ జారీ చేసే రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక సంస్థలు ఈ ప్రక్రియలో క్రియాశీలకంగా పాల్గొనేలా మార్గదర్శకాలు రూపొందించాలి. యజమాని చెల్లింపులు చేయకపోతే, లేదా ఇతర సమస్యలు తలెత్తితే వాటిని పరిష్కరించడానికి ఒక ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా భారతదేశంలోని లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికుల జీవితాల్లో సామాజిక మరియు ఆర్థిక భద్రతను తీసుకురావచ్చని మేము నమ్ముతున్నాము. BRUS అనేది కేవలం ఒక ఆలోచన మాత్రమే కాదు, దేశంలోని అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేసే ఒక శక్తివంతమైన సాధనం. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించి, కార్యాచరణలోకి తీసుకుంటే, రిటైల్ రంగ కార్మికుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురావడానికి ఇది ఒక గొప్ప ముందడుగు అవుతుంది. ఇది కేవలం ఆర్థిక ప్రయోజనం మాత్రమే కాదు, లక్షలాది కుటుంబాలకు భద్రత మరియు భరోసా కల్పిస్తుంది. ఈ దిశగా ప్రభుత్వం త్వరగా అడుగులు వేస్తుందని ఆశిద్దాం.

## భీమారం ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో చెట్ల బహిరంగ వేలం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 09 :** మంచిర్యాల జిల్లా భీమారం లోని ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో ని వివిధ రకాల చెట్లను బహిరంగ వేలం వేస్తున్నట్లు ఐటిడిఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.నర్సరీ ని బలోపేతం చేయటానికి అవసరమైన చర్యలు తీస్కుంటున్నామని దీనిలో భాగంగా మామిడి,సపోటా చెట్ల ను ఒక మీటర్ ఎత్తులో నరికి మళ్ళీ అంట్లు కట్టనున్నామని తెలిపారు. మామిడి,సపోటా చెట్ల తో పాటు వెదురు సరుగుడు, దుర్సినం,అశోక, తుమ్మ,ఆయిల్ పామ్,వేప,చింత, నేరేడు,ఉసిరి మొదలైన చెట్లు ఉన్నాయని,వీటిని నరికి మొద్దులను తీస్కొని పోవటానికి ఆగష్టు 13 నాడు భీమారం ఉద్యాన నర్సరీ లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గల రైతులు,వ్యాపారస్తులు,వ్యక్తులు ఆగష్టు 13 వ తేదీన వెనక్కి తిరిగి చెల్లింపని రూపాయలు 3,000/- దారావత్తు కట్టి వేలం లో పాల్గొనాలని కోరారు.మరిన్ని వివరాలకు భీమారం ఉద్యాన నర్సరీ సాంకేతిక అధికారి బి.రాజేంద్ర ప్రసాద్ ని (97033 33111) సంప్రదించగలరు

## శ్రీవారి సేవలో మంత్రి వీరాంజనేయస్వామి

తిరుమల ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి శనివారం నాడు శ్రీవారిని దర్శించుకున్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అందించేలా శ్రీవారి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం సంక్షేమానికి పెద్ద పీఠ వేశాం. ఉస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వెల్ఫేర్ లకు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుంచి రూ. 310 కోట్ల నిధులు కేటాయించాం. రూ. 100 కోట్లతో కొత్త భవనాలు, హస్టల్ నిర్మాణాలు, స్వచ్ఛంధ్ర మిషన్ లో భాగంగా రూ. 51 కోట్లతో టాయిలెట్ల నిర్మాణం చేపట్టాం. రూ. 143 కోట్లతో హాస్టల్స్ భవనాల మరమత్తులు చేయించామని అన్నారు.ఇంత పెద్ద మొత్తంలో ఏ ప్రభుత్వం చేయలేదు . రాజకీయం చేసే విధంగా వైసీపీ కుట్రలు చేస్తోంది? హాస్టల్స్ లో పిల్లలు నేలపై పడుకుంటున్నారని ముసలి కన్నీళ్లు వైసీపీ పెడుతోంది. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం పాలనలో మెరుగైన సౌకర్యాలు ఎందుకు చేయలేదు. గత పాలనకన్నా సౌకర్యాలు మెరుగుపరచడం, నాణ్యమైన బియ్యాన్ని విద్యార్థులకు అందిస్తూ?పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# జి.ఎం కి రాఖీ కట్టిన మహిళా ఉద్యోగినులు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 9:రాఖీ పండగ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మహిళా ఉద్యోగులందరికి రాఖీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమిని రాఖీ పండగగా జరుపుకుంటారని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రాఖీ పండగ అని.అమ్మలోని మొదటి అక్షరం అ ని.. నాన్నలోని రెండో అక్షరం న్న... ని కలిపి దేవుడి ఇచ్చిన బంధమే అన్న%ా%అని అమ్మలోని ఆప్యాయత, నాన్నలోని బాధ్యతను తీసుకునే అన్న జీవితాంతం సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సోదరమణి మణికట్టుకు కట్టే రక్ష అని అన్నారు. సోదరసోదరీమణులు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండగే రాఖీ అని, సోదరీ జీవితానికి ఎప్పుడూ రక్షగా ఉంటాను అని మాట ఇచ్చే రక్షా బంధన్ ను.. ఎప్పుడూ నీ రక్షణలో సోదరుడికి మాట రానీయక నడుస్తానుఅని సోదరి మాట ఇచ్చే రోజు ఈ రక్షాబంధన్ అని అంతే కాకుండా కుల మతాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పండగ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సివిల్ ఎస్.ఇ రాము, ఏ.ఐ.టీ.యూ.సీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, జి.ఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ గీతిక, మరియు జి.ఎం కార్యాలయ మహిళ ఉద్యోగిని లు పాల్గొన్నారు

# ఎన్నేడ్లయినా చెరిగిపోని బంధం అన్నా చెల్లెళ్ల అనుబంధం అంతటి గొప్ప అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ.. సత్యం శ్రీరంగం

## రక్తం పంచుకుని పుట్టకున్నా అక్కా, చెల్లి అని ఆప్యాయంగా పిలిచే ఈ బంధానికి కుల మత బేధాలు లేవు...



కూకట్పల్లి (ప్రజబలం) ఆగస్టు 09 :రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తన నివాసంలో ఇంటి ఆడపడుచు తొడబుట్టిన సోదరిమని సౌమిత్రి రాజ్యలక్ష్మి రాఖీ కట్టి, హారతి ఇచ్చి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. బాలానగర్ లో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి నివాసంలో నిర్వహించిన రాఖీ వేడుకలకు హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంకి మహిళా సోదరీమణులందరు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసి రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళా సోదరీమణులందరు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆప్యాయత, నమ్మకానికి అన్నా చెల్లెళ్ల అక్క తమ్ముడు మధ్య విడదీయరాని బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని అన్నారు. ఎన్నాళ్ళయినా, ఎన్నే%శీ%డ్లయినా చెరిగిపోని బంధం అన్నా చెల్లెళ్ల అనుబంధం అనీ, అంతటి గొప్ప అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. ఒక అన్నగా ఒక తమ్ముడిగా మీకు ఎల్లపుడు అండగా ఉంటా రాఖీ కట్టిన ప్రతి సోదరీమణులందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ప్రతి మహిళను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తూ వారిని స్వతంత్రులుగా ప్రగతి సాధించడం కోసం మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం మహిళా శక్తి పథకం తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు రేష్మా, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు విజయలక్ష్మీ, మారుతీ పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), శనివారం రోజున రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వగృహంలో ఆయన చెల్లెలు లీల, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాహిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం, రాజా యోగ శిక్షణ కేంద్రం సభ్యులు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అక్క, తమ్ముడు, అన్నా, చెల్లెలు, మధ్య అపారమైన సోదర, సోదరి ప్రేమను సూచించే ఈ రాఖీ పండుగ సౌభ్రాతృత్వం వెల్లి విరిసేలా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ రాఖీ పండుగ ప్రతి మహిళా జీవితంలో ఆనందం నింపాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ, మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

# స్వర్ణరథంపై శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షం

తిరుపతి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి వరలక్ష్మీ వ్రతం సందర్భంగా స్వర్ణరథంపై ఆశీనులై భక్తులను కటాక్షించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వంతో నాలుగుమాడ వీధుల్లో రథాన్ని లాగారు. కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.స్వర్ణ రథోత్సవం లో ఈవో జె. శ్యామల రావు దంపతులు, జేఈవో వి వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ శ్రీవాణి, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# వేములవాడ ఆర్టీసీ బస్టాండులో రాఖీ వేడుకలు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణికులతో కిటకిటలాడిన బస్టాండ్.




వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ లో టీజీ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఉద్యోగులు పరస్పరం రాఖీలు కట్టుకొని ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బందితో కలిసి రాఖీ పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఆర్టీసీ సంస్థలో పనిచేసే ఉద్యోగులు ఇంటిదగ్గర పండుగ జరుపుకోవాలని ఉద్యోగుల మనసులో ఉన్నప్పటికీ అట్టి విషయం బాధాకరమైనప్పటికీ వారికి ఆ లోటు లేకుండా ప్రతి సంవత్సరం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాఖీ పండుగను పురస్కరించుకొని బస్టాండులో ప్రయాణికుల రద్దీ విపరీతంగా నెలకొంది. సోదరులకు రాఖీ కట్టేందుకు సోదరీమణులు బయలుదేరిన నేపథ్యంలో వేములవాడ బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడింది

# కావాలనే మాతో మాట్లాడించారు. రుద్రంగి రైతులు.

## వీడియోలు తీసి దుష్ప్రచారం చేయడం సరికాదు.

## ప్రభుత్వ విప్ సహకారంతో మేము ఎరువులు తీసుకున్నాం.

## జిల్లాలో ఎరువుల కొరత లేదు కలెక్టర్. సందీప్ కుమార్ ఝ.



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం ), యూరియా కోసం మేము దుకాణానికి వెళ్తే కొందరు వ్యక్తులు వచ్చి మాతో బలవంతంగా మాట్లాడించి, వీడియో తీశారు, ఎరువుల కొరత ఉందని, మిగతా విషయాలు చెప్పాలని ఒత్తిడి చేశారు. అవే వీడియోలు టీవీ ఛానల్ లో ప్రసారం చేశారు. ఇక్కడ మాకు ఎరువులు సరఫరా లో ఎలాంటి ఇబ్బంది లేదు. రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సాగులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటున్నారు. మాతో కావాలని మాట్లాడించి దుష్ప్రచారం చేయడం సరికాదు అంటూ, పలువురు రైతులు రుద్రంగిలో శనివారం తెలిపారు.

రుద్రంగిలో ఎరువుల కొరత ఉందని గంటల తరబడి రైతులు వాటి కోసం వేచి చూసి ఇబ్బంది పడుతున్నారని ఓ టీవీ ఛానల్ లో పలువురు రైతులు తమ అభిప్రాయాన్ని చెప్పినట్లు శుక్రవారం రాత్రి ఒక టీవీ చానల్లో ప్రసారాలు చేశారు. కావాలనే ఓ మీడియా సంస్థ రైతులతో బలవంతంగా మాట్లాడించి, వాటిని ప్రసారం చేసింది. ఆ రైతులే శనివారం మీడియా ఎదుటకు వచ్చి తమతో కావాలని మాట్లాడించారని స్పష్టం చేశారు. ఎరువుల కొరత ఉందని కావాలనే ఒక ఎలక్ట్రానిక్ మీడియా సంస్థ లో దుష్ప్రచారం చేయడం సరికాదని రైతులు పేర్కొన్నారు.

జిల్లాలో సాగుకు అనుగుణంగా అందుబాటులో యూరియా నిల్వలు ఉంచామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ వెల్లడించారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. రుద్రంగి మండలంలో ఎరువుల కొరత లేదని, రైతులు సంయమనం పాటించాలని కోరారు

# సోషల్ మీడియాలో అవమానకర పోస్టులు ఇద్దరిపై కేసు.

## కఠిన చర్యలు తప్పవు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్.



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ), ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామానికి చెందిన సామనపల్లి శంకర్ ( కులం మాదిగ ), కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యుడిని ఉద్దేశించి మన ఊరు మన మండలం అనే వాట్సప్ గ్రూపులో ఇల్లంతకుంట గ్రామానికి చెందిన మహమ్మద్ సాదుల్ అనే వ్యక్తి పబ్లిక్ ఫ్లాట్ ఫారం లో దురుసుగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

అదేవిధంగా, అదే తేదీన నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త రాజు అనే వ్యక్తి, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ పై అసభ్యకరమైన మార్ఫింగ్ వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు అతనిపై కూడా కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా

పోలీసులు హెచ్చరిస్తూ సోషల్ మీడియా ద్వారా ఎవరు కూడా వ్యక్తి, పార్టీ, కులం లేదా ప్రాంతాన్ని అవమానించే విధంగా, అసభ్యకర రీతిలో, లేదా వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్టులు చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం జరిగిన పక్షంలో, ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లంతకుంట ఎస్ఐ స్పష్టం చేశారు

# అన్నా చెల్లెల అనుబంధం రక్షాబంధన్



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 9( ప్రజాబలం) వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్ లో అన్న, చెల్లెలు మరియు అక్క, తమ్ముళ్ల మధ్య ప్రేమకు మరియు నమ్మకానికి ప్రతీక అయినటువంటి రక్షాబంధన్ సందర్భంగా తమ సోదరుడు.. వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారికి ఆయన నివాసంలో రాఖీ కట్టిన సోదరీమణులు అనంతమ్మ మరియు సత్యమ్మ.తన సోదరుడు వైభవ్ ఆనంద్ కు రాఖి కట్టిన డాక్టర్ మెతుకు ఆనంద్ గారి కూతురు లివినూత్న ఆనంద్, లు రాఖీ పండుగ సంతోషంగా జరుపుకున్నట్టు తెలిపా

# లక్డికాపూల్‌లో సదరన్ ట్రావెల్స్ యొక్క నూతన రీజనల్ హెడ్ ఆఫీసు ఘనంగా ప్రారంభం







లక్డికాపూల్‌లో సదరన్ ట్రావెల్స్ యొక్క నూతన రీజనల్ హెడ్ ఆఫీస్ను ఘనంగా ప్రారంభించారు భారతదేశంలోప్రముఖ పర్యాటక సంస్థలలో ఒకటైన సదరన్ ట్రావెల్స్,హైదరాబాద్ లక్డికాపూల్‌లో తన కొత్తప్రాంతీయ ప్రధాన కార్యాలయంను ఆగస్టు 9, 2025న ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యాలయం దక్షిణ భారతదేశంలోని అన్ని కార్యకలాపాలను సమర్థవంతంగాసమన్వయం చేయడం కోసం కేంద్రంగాపని చేస్తుంది. ఈ విస్తరణ, సంస్థఅభివృద్ధిలో మరో కీలక మైలురాయిగానిలిచింది. The newoffice, located in Lakdikapul, was inaugurated on 09 Aug 2025 by theChief Guest- Sri N Uttam Kumar ReddyHon%µ%ble Minister for Irrigation, Food & CivilSupplies, Govt. of Telangana along withGuest ofHonour - Sri Ponnam PrabhakarHon%µ%ble Minister for Transport, Govt. of Telangana,Sri DayanandBoggarapuMember, Telangana Legislative Council andSmt. SrijanaGummalla, IASCommissioner of Panchayat Raj & Rural Devp., Govt.of Telangana ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పర్యాటక భాగస్వాములు మరియు సంస్థకు ఎంతోకాలంగా మద్దతు ఇస్తున్న కస్టమర్లు పాల్గొనడం గర్వకారణం.

ఇది సదరన్ ట్రావెల్స్‌కు కలిగిన విశ్వాసాన్నిమరింత బలోపేతం చేసింది. ఈసందర్భంగా సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్డైరెక్టర్ శ్రీ కృష్ణ మోహన్ఆలపాటి మాట్లాడుతూ "లక్డికాపూల్‌లోని మా కార్యాలయంనగరం మధ్యలో ఉండటంతో అందరికీ సులభంగా అందుబాటులో ఉంటుంది. దక్షిణ భారతదేశంలో ప్రయాణాలపై డిమాండ్ పెరుగుతున్న క్రమంలో, ఈ ప్రాంతీయ కార్యాలయంమరింత వేగంగా మరియు సమర్థవంతంగా సేవలుఅందించేందుకు కీలక పాత్ర పోషిస్తుందిఅని తెలిపారు. సదరన్ట్రావెల్స్ ఇప్పటివరకు 50 లక్షలకు పైగా హ్యాపీ కస్టమర్లకు,99% కస్టమర్ల సంతృప్తి రేటుతో సేవలందించడం గర్వకారణం. ప్రపంచవ్యాప్తంగా 2000కి పైగా గ్రూప్మరియు కస్టమైజ్డ్ హాలిడే ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. 50 ఏళ్లకు పైగా అనుభవంతో, విభిన్నమైనహాలిడే ప్యాకేజీలపై భారీ తగ్గింపులు అందిస్తున్నారు. సంస్థను1970లో దివంగత శ్రీ ఆలపాటి వెంకటేశ్వరరావుస్థాపించారు. ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. భారత ప్రభుత్వపర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందినఈ సంస్థ, 8 సార్లు "నేషనల్ టూరిజం అవార్డ్" ను గెలుచుకోవడం గర్వకారణం.అదేవిధంగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలనుండి మరియు ఇతర ప్రతిష్టాత్మకసంస్థల నుండి అనేక పురస్కారాలుఅందుకుంది.

సదరన్గ్రూప్ ఢిల్లీ, జైపూర్, వారణాసి (కాశీ విశ్వనాథ ఆలయ కారిడార్ లోపల), విజయవాడలలో 225కి పైగా గదులతో హోటల్స్ను నిర్వహిస్తోంది. అలాగే అమరావతిలో కొత్త లగ్జరీ హోటల్ నిర్మాణం కోసం Courtyard byMariott సంస్థతో భాగస్వామ్యం ఏర్పరచింది. ఈ హోటల్ త్వరలో ప్రారంభం కానుంది. Ph: 7800600 400. Visit: www.southerntravels.com

## ఘనంగా యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ వేడుకలు





**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 9** యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బి - 1 కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా యూత్ కాంగ్రెస్ నాయకులు కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా యువజన నాయకులు రాయబారపు కిరణ్, జావీద్ ఖాన్, చిప్పకుర్తి శశిధర్ లు చెన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్ మరియు మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బియ్యపు రవికిరణ్ లకు శాలువల తో సన్మానించారు. అనంతరం రాయబారపు కిరణ్ మాట్లాడుతూ 1960 సంవత్సరం ఆగస్టు 9 తారీకు రోజు యువజన కాంగ్రెస్ ని ఆవిర్భవించడం జరిగిందన్నారు. ఆనాటి నుండి ఇప్పటివరకు యువ నాయకులు రాజకీయాల్లో, సమాజంలో తమ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కూడా యువజన కాంగ్రెస్ నాయకుల పాత్ర ఎంతో ఉందని నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో యువజన కాంగ్రెస్ పార్టీ ఎంతో కీలక పాత్ర పోషించిందని అలాగే యువ నాయకుడు ఎంపీ గడ్డం వంశీకృష్ణ విజయంలో కూడా యువజన కాంగ్రెస్ పార్టీ ఎంతో కష్టపడిందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా యువజన కాంగ్రెస్ నాయకులు ముందుండి గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఒజ్జ గణేష్, సురేందర్, తౌసిఫ్, సాయి,కిరణ్, మహేష్, సతీష్,చింటూ, సాజన్, తరుణ్, వేణు, రాజేష్, వెంకటేష్, యాసిన్, మనిధీప్, విజయ్, సోహెల్ బన్నీ యువ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

### కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశానుసారం, వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్, వేములవాడ పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగ మురళి, వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇన్నారం సాగర్, వేములవాడ అర్బన్ అధ్యక్షుడు చీట్ల శ్రీనివాస్, కొనరావుపేట మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ అజయ్, వినయ్, సాగర్, భాస్కర్, సునీల్, ఇర్ఫాన్, నవీన్, అశోక్, వంశీ, శేఖర్, హరీష్, నాగరాజు, సల్మాన్, నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మారని రైల్వే శాఖ తీరు

### గత అనుభవాల నుండి పాటలు నేర్చుకొని రైల్వే శాఖ

సికింద్రాబాద్ రైల్వే అధికారుల తీరు మారడంలేదు. చివరి నిమిషంలో ట్రైన్ ఫ్లాట్ ఫార్మ్ మారుస్తూ ప్రయాణికుల్ని ప్రమాదంలో నేడుతున్నారు. కుంభమేళా సందర్భంగా ఢిల్లీలో చివరి నిమిషంలో ఫ్లాట్ ఫారం నెంబర్ చేంజ్ చేస్తూ అనౌన్స్ చేయడంతో 18 మంది దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. శనివారం నాడు సికింద్రాబాద్ స్టేషన్ లో ఆదే లోపం మరోసారి పునరావృత్తం అయింది. హైదరాబాద్ టు న్యూ ఢిల్లీ తెలంగాణ ఎక్స్ ప్రెస్ ప్రతిరోజు ఫ్లాట్ ఫారం నెంబర్ వన్ 1 వస్తుంది. కానీ రైల్వే శాఖ చివరి నిమిషాల్లో ఫ్లాట్ ఫామ్ నెంబర్ 2కు మారుస్తూ అనౌన్స్ చేసింది. దాంతో తో రైల్ మిస్ అవుతుంది అన్న భయాందోళనలో ప్రయాణికులు నేరుగా రైల్వే ట్రాక్ మీదనుండి ఫ్లాట్ ఫామ్ కు ప్రమాదబరితంగా పరుగులు తీసారు. శనివారం నేడు రాఖీ పౌర్ణమి నేపథ్యంలో భారీగా ప్రయాణికులు వచ్చారు. చివరి నిమిషాల్లో ఫ్లాట్ఫారం నెంబర్ మార్చడం పట్ల ప్రయాణికులు మండిపడుతున్నారు. మహిళలు, వృద్దులు, పిల్లలతో వున్నావాళ్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## సింగూరు ప్రాజెక్టుకు ఎలాంటి ఇబ్బంది లేదు

### ఈ ఎన్ సి జనరల్





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 9 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** సింగూర్ ప్రాజెక్ట్ పై,డ్యామ్ సేఫ్టీ అధికారులు, నివేదిక ఇచ్చిన నేపథ్యంలో, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు, సింగూరు ప్రాజెక్టు గేట్లు, డ్యాం కట్ట, నాణ్యతను పరిశీలించారు, నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ అంజద్ హుస్సేన్, (ఈ ఎన్ సి) ఆపరేటింగ్, మెయింటెనెన్స్ శ్రీనివాస్, చీఫ్ ఇంజనీర్ సెంట్రల్ డిజైన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు, ప్రాజెక్టు నాణ్యతను పరిశీలించారు, అనంతరం (ఈ ఎన్ సి) జనరల్ మాట్లాడుతూ, ప్రాజెక్టుకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు, టెంపరరీ మరమతులకు నిధులు కేటాయించామని, సింగూరు ప్రాజెక్టు డేంజర్ జోన్ లో లేదని తెలిపారు, వేసవిలో పూర్తిస్థాయి మరమ్మతులు చేస్తామని, నీరు బేస్ లెవల్ కు తగ్గేవరకు ఏమి చేయలేమన్న ఆయన, ప్రాజెక్టులో స్టోరేజీ ఎక్కువగా లేకుండా చూస్తామన్నారు...

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com